31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525

Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 332 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Sunday, March,15, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌పై అమెరికా గురి

### ఆచూకీ చెబితే రూ.92 కోట్లు

ఢిల్లీ,:ఇరాన్‌తో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన అమెరికా, ఇప్పుడు ఆ దేశ అగ్ర నాయకత్వాన్ని నేరుగా లక్ష్యంగా చేసుకుంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో పాటు పలువురు ఉన్నతాధికారుల ఆచూకీ తెలిపిన వారికి 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 92.47 కోట్లు) రివార్డు ఇస్తామని సంచలన ప్రకటన చేసింది. అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 'రివార్డ్స్ ఫర్ జస్టిస్' కార్యక్రమం కింద ఈ ప్రకటనను విడుదల చేసింది. మొజ్తబా ఖమేనీతో పాటు రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన కీలక సైనికాధికారులు అలీ అస్ఘర్ హెజాజీ, సెక్యూరిటీ చీఫ్ అలీ లారీజానీ పేర్లను కూడా ఈ జాబితాలో చేర్చింది. కొందరి ఫోటోలు అందుబాటులో లేకపోవడంతో వారి షాడో చిత్రాలను ప్రచురించింది.ఫిబ్రవరి 28న జరిగిన దాడిలోనే మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించగా, ఆయన కుమారుడు, ప్రస్తుత సుప్రీం లీడర్ మొజ్తబా కూడా తీవ్రంగా గాయపడ్డారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. ఈ దాడిలో ఆయన ముఖం గుర్తుపట్టలేనంతగా మారి ఉండొచ్చని, అందుకే ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బహిరంగంగా కనిపించడం లేదని అమెరికా అనుమానిస్తోంది.



## మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్..

ఢిల్లీ,: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇవాళ జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. "నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి.ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు.త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు.



## ఇరాన్ క్షిపణి దాడిలో దెబ్బతిన్న 5 అమెరికా రీఫ్యూయలింగ్ విమానాలు

దుబాయ్: సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌లో ఉన్న రీఫ్యూయలింగ్ విమానాల పై ఇరాన్ క్షిపణి దాడి చేసింది. ఆ దాడుల్లో సుమారు అయిదు రీఫ్యూయలింగ్ విమానాలు స్వల్పంగా ధ్వంసమైనట్లు తెలిసింది. అమెరికాకు చెందిన ఓ మీడియా ఈ కథనాన్ని రాసింది. సౌదీ బేస్‌లో ఉన్న విమానాలపై ఇటీవల దాడి జరిగిందని, ఆ దాడిలో స్వల్పంగా ఆ విమానాలు దెబ్బతిన్నాయని, కానీ అవి పూర్తిగా ధ్వంసం కాలేదని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. దెబ్బతిన్న రీఫ్యూయలింగ్ విమానాలకు రిపేర్ చేస్తున్నట్లు తెలిపారు.ఇక అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం. ఇరాక్ గగనతలంలో గురువారం రాత్రి కూలిన విషయం తెలిసిందే. అయితే ఆ దుర్ఘటనలో ఆ విమా నంలో ఉన్న ఆరుగురు మృతిచెందినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. కేసీ-135 విమానం రీఫ్యూయలింగ్ చేస్తున్న సమయంలో కూలింది. పశ్చిమ ఇరాక్ ప్రాంతంలో ఆ విమానం కూలింది. అయితే మరో విమానం మాత్రం సేఫ్‌గా ల్యాండ్ అయినట్లు సెంట్రల్ కమాండ్ చెప్పింది. రీఫ్యూయలింగ్ విమానం ఎందుకు కూలిందన్న కోణంలో దర్యాప్తు జరుగుతున్నట్లు అమెరికా మిలిటరీ అధికారులు చెప్పారు. అయితే శత్రు దేశమో లేక స్నేహపూర్వక ఫైరింగ్‌లో ఆ విమానం కూలలేదని మాత్రం అధికారులు వెల్లడించారు.



## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

### అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

హైదరాబాద్,మార్చి14 : తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్టు చెబుతూ ప్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి.

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**

**కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ,మార్చి14 : గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.



## 16న ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్

న్యూఢిల్లీ, మార్చి 14,: దేశంలోని అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలతో సహా కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో త్వరలోనే అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను సోమవారం ఈసీ ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తైంది. బెంగాల్ మినహా మిగిలిన రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాల కూడా విడుదలైంది.నేడో, రేపో బెంగాల్ ఓటర్ల తుది జాబితా కూడా విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లపై ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇతర అధికారులు పర్యటించారు. ఈ దఫా పశ్చిమబెంగాల్ ఎన్నికలకు సంబంధించి మరిన్ని చర్యలు తీసుకోబోతున్న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు.అయితే 2021లో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 294 నియోజకవర్గాలకు గాను 160 మంది సాధారణ పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించగా ఆ సంఖ్యను ఈ సారి పెంచుతున్నట్టు తెలుస్తోంది.



## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ది చేస్తామని హామీ

కరీంనగర్, మార్చి14 :కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది.



## శక్తివంతంగా మారుతున్న తెలంగాణ జాగృతి

హైదరాబాద్, మార్చి 14,: తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నేతలు ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కొంత తడబడుతు న్నారనే విమర్శలు ఉన్నాయి. తాము ఇంకా సమర్థవంతమైన ప్రతిపక్షంగా మారలేకపోతున్నాం అని గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. బీఆర్ ఎస్ పార్టీ కంటే వేగంగా ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై స్పందిస్తూ, ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లగ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత చేసిన పోరాటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణం ?వుతోంది. నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడటం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బీఆర్ ఎస్ కేడర్ అంతా స్తబ్దుగా ఉన్న తరుణంలో, ఆమె నేరుగా గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వడం ద్వారా అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు ప్రజల్లో ఆమెపై సానుభూతి , మద్దతు పెరుగడానికి కారణం అయింది.



## తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

- ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి
- మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన

మెదక్,మార్చి14 : మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది.

# ఎస్.సి. యాక్షన్ ప్లాన్ విడుదల

## జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజా దర్బార్) ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 ను విడుదల చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తెలిపారు. లిఈ యాక్షన్ ప్లాన్ లో బ్యాంకు అనుసంధానంతో ఆర్థిక సహాయ పథకములు రవాణా రంగం పథకం క్రింద ఇవి టూ వీలర్, త్రి వీలర్ లు, వ్యవసాయ పథకముల క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపాలిటి పరిధి లోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు, వ్యవసాయేతర పథకములకు వయస్సు 21 నుండి 50 సం. రాల వరకు వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకములకు వయస్సు 21 నుండి 60 సం.రాల వయస్సు కలిగిన వారు ఆన్లైన్ ప్రక్రియ(ంశీవివిఎం.ఎన్ర్ర్ర.స్త్రశీజ.ఙఅ) (ఇంటర్ నెట్ / మీసేవా సెంటర్) లలో ఈ నెల 17 నుండి 24 వరకు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అభ్యర్ధుల యొక్క సంవత్సర ఆదాయం రూ. లక్షా యాభై వేలు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ. రెండు లక్షలు పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటి, మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీల ప్రాంతాల వారికి మించకుండా కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ చేసుకోవటానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది), ఆదాయ ధృవీకరణ పత్రం ( మీసేవ జారీ చేసింది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం పథకములకు ) ఇవి ద్విచక్ర వాహనాల కోసం ఎస్.సి./గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. జోమాటో, స్విగ్గి, రాపిడో, ఉబేర్ వంటి క్లెయిమ్ చెయ్యడానికి సంబంధింత సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. పట్టాదార్ పాస్ బుక్ (సోలార్) పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరముల భూమి అవసరం), దివ్యాశీగులు (సదరం సర్టిఫికెట్), పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరమవుతాయన్నారు.

# సైబర్ కేటుగాళ్లను హడలెత్తిస్తున్న తెలంగాణ పోలీసులు:117 మంది అరెస్ట్!




కొత్తూరు, మార్చి 14 (ప్రజా దర్బార్): హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేటుగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. విదేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడుతున్న క్రిమినల్స్ కు మ్యూల్ అకౌంట్లు సమకూరుస్తున్న వారిని వరుసగా అరెస్టులు చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఆపరేషన్ ఆక్టోపస్ పేర వేర్వేరు రాష్ట్రాల్లో దాడులు జరిపిన ప్రత్యేక బృందాలు 117 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వీటిలో అత్యధికంగా ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్ నేరాలు 63 ఉన్నాయి. ఆ తరువాత 6 డిజిటల్ అరెస్టులు, 4ఓటీపీ ఫ్రాడ్, ఒక సోషల్ మీడియా మోసం కేసులు ఉన్నాయి. ఇక, గత నెలలో 34.76లక్షల రూపాయలను బాధితులకు రీఫండ్ చేశారు. ఆపరేషన్ ఆక్టోపస్ లో భాగంగా 16 రాష్ట్రాల్లో అరెస్ట్ చేసిన 117మంది నిందితులకు దేశవ్యాప్తంగా 1,081 కేసులతో సంబంధం ఉన్నట్టుగా వెల్లడైందని అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ) ఎం.శ్రీనివాస్ తెలిపారు. వీరి ఖాతాల్లో నుంచి 139 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్టుగా నిర్ధారణ అయ్యిందన్నారు. ఇక, నిందితుల నుంచి 36లక్షల రూపాయల నగదు, 221 మొబైల్ ఫోన్లు, 26ల్యాప్ టాప్ లు, 115 చెక్ బుక్కులు, 141 సిమ్ కార్డులు, 54 డెబిట్ కార్డులు, 56 షెల్ కంపెనీల స్టాంపులు, ఒక క్యాష్ కౌంటింగ్ మిషన్ , 152 పాస్ బుక్కులు, 5 ట్రేడ్ లైసెన్సులు, 6 ఆడిట్ నివేదికలు, 3 లెడ్జర్లను సీజ్ చేసినట్టు వివరించారు. ఇక, జోనల్ సైబర్ సెల్స్ కు గత నెలలో 2,963 పిటిషన్లు వచ్చాయి. వీటిలో 461 పిటిషన్లపై అధికారులు ఎఫ్ ఐఆర్ లు నమోదు చేశారు. ఈ కేసుల్లో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 11మందిని అరెస్ట్ చేశారు. బాధితులకు 24.10 లక్షల రూపాయలను రీఫండ్ చేశారు. సైబర్ పెట్రోలింగ్ ను నిరంతరం జరుపుతూ ఇంటెలిజెన్స్ ట్రాకింగ్ ద్వారా ఆన్ లైన్ గేమింగ్ , బెట్టింగ్ యాప్ లను సోషల్ మీడియాలో ప్రోత్సహిస్తున్న124 ఫేస్ బుక్ , ఇన్ స్టాగ్రాం ప్రొఫైళ్లను సైబర్ పోలీసులు గుర్తించారు. 539 పెయిడ్ అడ్వర్టయిజ్ మెంట్లను నడుపుతూ యువతను బెట్టింగ్, గేమింగ్ వైపు ఆకర్షితులను చేస్తున్నారు. ఈ క్రమంలో 124 ప్రొఫైళ్లను సోషల్ మీడియా ప్లాట్ ఫాంల నుంచి తొలగించారు. సీ మిత్ర ద్వారా గత నెలలో సైబర్ మోసాలకు గురైన 2,396మంది బాధితులకు ఫిర్యాదులు నమోదు చేయటంలో మార్గదర్శకత్వం అందించారు. వచ్చిన కంప్లయింట్ల ఆధారంగా 257జీరో ఎఫ్ ఐఆర్ లను జారీ చేశారు. సైబర్ మోసానికి గురైతే బాధితులు వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని అదనపు కమిషనర్ శ్రీనివాసులు సూచించారు. దాంతోపాటు www. cybercrime. gov.in లో కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు....

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

# అభివృద్ధికి రూ.10.40 కోట్ల నిధులు




చేవెళ్ల, మార్చి 14(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపల్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పురపాలక సంఘంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి వచ్చే ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను రూ.10.29 కోట్లుగా ప్రతిపాదించారు. డిపాజిట్ల రూపంలో రూ.9 లక్షలు, గ్రాంట్ల రూపంలో రూ.2.04 కోట్లు ఆదాయం ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. ఖర్చుల పరంగా ఉద్యోగుల జీతాలకు రూ.2.45 కోట్లు, పవర్ చార్జీలకు రూ.16 లక్షలు, వనమహోత్సవ కార్యక్రమాలకు రూ.78.95 లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ.80 లక్షలు, లోన్ చెల్లింపులకు రూ.1.50 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.1.52 కోట్లు, గ్రాంట్ల ద్వారా చేపట్టే పనులకు రూ.2.04 కోట్లు, ఇతర నిర్వాహణ ఖర్చులకు రూ.2.13 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం ఖర్చుల అనంతరం రూ.33.50 లక్షల మిగులు ఉండేలా బడ్జెట్ అంచనా వేశారు. ఇదిలా ఉండగా, చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ.10.40 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్, సీఆర్ఆర్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు,డ్రైనేజీ పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం,వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య,మేనేజర్ నరేందర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, వార్డ్ అధికారులు పాల్గొన్నారు.

# నిర్భయ నిధి కింద ములుగు జిల్లా ఎంపిక

## - కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సీతక్క



ములుగు ప్రతినిధి, మార్చి 14(ప్రజాదర్బార్): నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం "మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు" కార్యక్రమాన్ని చేపట్టింది. దీంట్లో భాగంగా తెలంగాణలోని ములుగు జిల్లాను ఎంపిక చేశారు. ములుగు జిల్లాను ఎంపిక చేయడం పట్ల తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని శనివారం నాడు ఢిల్లీలో కలిసి ధన్యవాదాలు తెలియజేసారు . ఈ పథకం ద్వారా ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు జెండర్-రెస్పాన్సివ్ మౌలిక సదుపాయాలు, మెరుగైన నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. ములుగులో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో.. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ.. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పూర్తి సహకారాన్ని అందిస్తుందని కేంద్రమంత్రికి సీతక్క చెప్పారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చొరవను అభినందిస్తూ.. తెలంగాణలో ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల రక్షణను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పాలనా' ( - మిషన్ శక్తి) పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల గౌరవ వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ. 5,500, హెల్పర్లకు రూ. 3,000 మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నారని.. ఇది వారు చేసే పనికి, బాధ్యతకు ఏమాత్రం సరిపోదని మంత్రి సీతక్క కేంద్రమంత్రికి వివరించారు. ఒక క్రెచ్‌లో దాదాపు 25 మంది పిల్లల సంరక్షణను చూడటం ఎంతో బాధ్యతతో కూడుకున్న పని అని.. ప్రస్తుత జీవన ప్రమాణాల దృష్ట్యా ఈ వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని మంత్రి సీతక్క వివరించారు. తక్కువ వేతనాల వల్ల నిపుణులైన సిబ్బందిని ఈ పథకంలో కొనసాగించడం కష్టమవుతోందని.. ఇది పరోక్షంగా శిశు సంరక్షణపై ప్రభావం చూపుతుందన్నారు. పనిచేసే తల్లులకు అండగా నిలిచే ఈ పథకం విజయవంతం కావాలంటే.. సిబ్బందికి ఇచ్చే వేతనాలను ప్రస్తుత వేతన ప్రమాణాలకు అనుగుణంగా పెంచాలని మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత, శిశు సంక్షేమం కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు.

# సింగరేణి రక్షణ కవచాలకు వృత్తి నైపుణ్య మెరుగులు

# ముగిసిన 38వ బ్యాచ్ శిక్షణా తరగతులు



కొత్తగూడెం మార్చి 14 /ప్రజా దర్బార్: ఆపదలో ప్రాణదాతలుగా నిలవాలన్నా, అగ్ని ప్రమాదాల నుండి సంస్థ ఆస్తులను కాపాడాలన్నా సెక్యూరిటీ సిబ్బందికి సమయస్ఫూర్తి, సాంకేతిక పరిజ్ఞానం అత్యవసరమని ఏరియా సెక్యూరిటీ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ ఉద్ఘాటించారు. కొత్తగూడెంలోని యస్‌డపి.సి. శిక్షణ కేంద్రంలో గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా 34 మంది సిబ్బందికి నిర్వహించిన 38వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ శిక్షణలో భాగంగా సిబ్బందికి కేవలం సిద్ధాంతపరమైన అవగాహనే కాకుండా, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో మెలకువలు నేర్పించారు. మెయిన్ హాస్పిటల్ నిపుణుల ద్వారా ప్రాథమిక చికిత్సలో మెలకువలు. మైన్స్ రెస్క్యూ స్టేషన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ అధికారులచే అగ్నిమాపక పద్ధతులపై శిక్షణ. సామాజిక బాధ్యతతో కూడిన వృత్తి ధర్మం ముఖ్య అతిథి జాకీర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, శిక్షణ పొందిన ప్రతి జవాన్ "ప్రథమ చికిత్సకుడిగా" మారి ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటివారిని కాపాడగలరని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో నీతినిజాయితీ, క్రమశిక్షణ కలిగి ఉంటూనే, సామాజిక దృక్పథాన్ని అలవరుచుకోవాలని సూచించారు. దీనికి నిదర్శనంగా, శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది తమ ఉదారతను చాటుకుంటూ శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయానికి నిత్యావసర సరుకులను వితరణ చేశారు. ఈ సందర్భంగా కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యం. పెద్దులు, డి. అజయ్ లకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు.

# బోథ్ లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు...

# ప్రారంభంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్..



బోథ్, ప్రజాదర్బార్ మార్చ్14: బోథ్ పట్టణంలోని న్యూ కాలనీలో పూర్తయిన పలు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్,ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి పేదవాడికి కూడు, గుడ్డతో పాటు గౌరవప్రదంగా నివసించేందుకు సొంత ఇల్లు ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరితే సమాజంలో వ్యక్తికి గౌరవం పెరుగుతుందని అన్నారు. అలాగే త్వరలోనే మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ షేక్ రజియా బేగం, వార్డు సభ్యులు షేక్ షాకీర్, పద్మారావు, సంతోష్, గిరిజ బాయ్, కౌసర్, పోతన, మాజీ వార్డు సభ్యులు తుకారం, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామ రోడ్డు కోసం ఎమ్మెల్యేను కలిసిన

# ఎనకపల్లి సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు



చేవెళ్ల,మార్చి 14(ప్రజాదర్బార్) : మండల పరిధిలోని ఎనకపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతిరోజూ ఆ రహదారి మీదుగా ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా విద్యార్థులు మరియు వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తమ గ్రామానికి త్వరితగతిన బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మించాలని వారు కోరారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం గ్రామాల బీటీ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, తమ గ్రామానికి కూడా వెంటనే రోడ్డు మంజూరు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య సమస్యను సానుకూలంగా స్వీకరించి, కొద్ది రోజులలోనే రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 14, ప్రజాదర్బార్: గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. శనివారం జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో పైప్‌లైన్‌ల మరమ్మతులు నిర్వహణ పనులను తక్షణమే పూర్తి చేసి త్రాగు నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మోటార్ల సమస్యలు చిన్న చిన్న లోపాలను గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఇంట్రా ఈఈ రమేష్, బాన్సువాడ గ్రీడ్ ఈఈ స్వప్న, డిప్యూటీ ఈఈ లు ధర్మేందర్, కౌశిక్,ఎఈ లు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ సమ్మాన్ నిధి

# రైతాంగం పట్ల , కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం



కుల్కచర్ల, మార్చి14(ప్రజాదర్బార్) కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందని, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కుల్కచర్ల మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చలివేంద్రం మహేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి 2వేల రూపాయలను శనివారం 22వ విడతగా వేయడం రైతు సంక్షేమం పట్ల పిఎం నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలు కాగానే రైతు భరోసా పైసలు రైతుల ఖాతాలో వేస్తామని ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చాడని ఎన్నికలు పూర్తైన కూడా నేటికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రైతుభరోసా, బోనస్, రైతు బీమా ఎగ్గొట్టారని అన్నారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు రైతు భరోసా నిధుల్ని అందించాలని డిమాండ్ చేశారు.

## దోపిడి దొంగల ముఠాను అరెస్టు చేసిన సూర్యాపేట పోలీసులు

సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: ఆటోలో ప్రయాణికుల్లా నటించి నిశ్శబ్ద ప్రదేశంలోకి తీసుకెళ్లి ప్యాసెంజర్ల వద్ద బంగారం చోరీ/రాబరీల కేసులో నలుగురు నిందితులను ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసిన పోలీసులు. కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులు కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నశ్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్ ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగలించి దొంగరించిన ఆటోలో ప్రయాణం చేస్తూ ఒంటరిగా ప్రయాణిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వృద్ధ మహిళ ను బెదిరించి ఆభరణాలు దొంగలించడం, దొంగలించిన ఆటోలోనే తిరుగుతూ రాత్రివేళ తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం వీరి పద్ధతి అని తెలిపారు. సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి ఈనెల 6 తేదీన ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని కోటి నాయక్ తండ శివారులో ఒక వృద్ధురాలిని ఆటోలో ఎక్కించుకుని కొంత దూరము తీసుకువెళ్లి వృద్ధురాలని చంపుతామని బెదిరించి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న వెండి గొలుసు దొంగలించుకొని వెళ్ళినారు దీనిపై సంబంధిత వారు 10వ తారీఖున ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా రాబరీ దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది. ఆత్మకూరు పోలీసులు నేరానికి పాల్పడ్డ వారిని టెక్నాలజీ ద్వారా గుర్తించి కదలికలను గమనిస్తూ ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎనుబాముల గ్రామ స్టేజీ వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు అనుమానిత వ్యక్తులు ఒక టీఎస్ 29 టీ 1190 ఆటోలో నిమ్మికల్ వైపు వెళుతున్నారు. వీరిని ఆపి తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. కోదాడ రాజీవ్ నగర్ కు చెందిన కంచుకొమ్ముల సంతోష్ ఏ1, కంచుకొమ్ముల గణేష్ ఏ2, కంచుకొమ్ముల సాయికిరణ్ ఏ4, సూర్యాపేటకు చెందిన షేక్ నశ్రీన్ ఏ3 ఉగా గుర్తించడం జరిగింది.

# ప్రతీ ఇంట్లో కరెంట్ బిల్లు రూ.100 కూడా రాదు.. ఈ సింపుల్ టిప్స్ పాటిస్తే చాలు



కొత్తూరు, మార్చి 14 (ప్రజా దర్బార్): ప్రస్తుత కాలంలో విద్యుత్ బిల్లులు పెరిగిపోతున్నాయి. స్మార్ట్ చిట్కాలతో వీటిని సులభంగా తగ్గించుకోవచ్చు. అనవసర వినియోగాన్ని తగ్గించడం, సరైన ఉపకరణాలను వాడటం, విద్యుత్ స్లాబ్‌లను అర్థం చేసుకోవడం ద్వారా నెలకు వందల నుంచి వేల రూపాయలు ఆదా చేయవచ్చు. చిన్న పొదుపు అలవాట్లు పెద్ద మొత్తంలో ఆదాకు దారి తీస్తాయి. మారుతున్న కాలంతో పాటు టెక్నాలజీ వినియోగం పెరుగుతోంది. ఇంటిలో టీవీలు, ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్లు, వైఫై రూటర్లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలు, వాక్యూమ్ క్లీనర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వీటి వినియోగం వల్ల విద్యుత్ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. వేలల్లో వచ్చే కరెంట్ బిల్లులను వందల్లోకి తగ్గించుకోవడం సాధ్యమే. సరైన పద్ధతులు, అవగాహనతో నెలకు వందల రూపాయల నుంచి వేల రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చు. చిన్న పొదుపు అలవాట్లు దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో సేవింగ్స్‌కు దారి తీస్తాయి.

పొదుపుకు మార్గాలు.

ఛార్జర్ల సరైన వినియోగం.

ఇంట్లో ప్రతీ గదికి ఒక ఛార్జర్ ఉంచడం, వాటిని ప్లగ్‌లోనే వదిలేయడం వల్ల మనం వాడకపోయినా ఏటా 10 శాతం అదనపు విద్యుత్ బిల్లు వస్తుంది. అవసరం లేనప్పుడు ఛార్జర్లను ప్లగ్‌ల నుంచి తప్పనిసరిగా తీసివేయాలి.

సరైన లైటింగ్.

చదువుకునేవారు గది అంతా పెద్ద లైట్ వేసే బదులు, ఎక్కువ వెలుతురునిచ్చే టాస్క్ లైట్‌ను వాడటం ద్వారా కరెంటును ఆదా చేసుకోవచ్చు. సిఎఫ్ఎల్ బల్బులు అధికంగా కరెంటును వినియోగిస్తాయి. అవి ఉంటే వెంటనే ఎల్ఈడి బల్బులతో మార్చడం ద్వారా 90 శాతం వరకు విద్యుత్ ఆదా అవుతుంది.

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు.

డెస్క్‌టాప్‌లు, ల్యాప్‌టాప్‌లు విద్యుత్ బిల్లు పెరగడానికి ముఖ్య కారణం. వీటిని అవసరమైనప్పుడు మాత్రమే వాడాలి. ఐదు పది నిమిషాల కంటే ఎక్కువ సమయం వాడనప్పుడు తప్పనిసరిగా షట్‌డౌన్ చేసి స్విచ్ ఆఫ్ చేయాలి. కేవలం నిమిషాల తరబడి ఆన్ చేసి ఉంచడం వల్ల నెలకు ఐదు యూనిట్లకు పైగా అదనపు విద్యుత్ వినియోగం జరుగుతుంది. ఇలా ఐదు ఎలక్ట్రానిక్ వస్తువులను అజాగ్రత్తగా వాడితే నెలకు రూ. 200కు పైగా అదనపు బిల్లు కట్టాల్సి వస్తుంది.

సహజ వెంటిలేషన్.

ఇంట్లో సహజ కాంతి, గాలి వచ్చేలా చూసుకోవడం వల్ల లైట్లు, ఫ్యాన్ల వాడకాన్ని తగ్గించుకోవచ్చు. ఇది ఆరోగ్యానికి కూడా మంచిది.

వేడి నీటి వినియోగం.

ఉదయం వేడి నీటి స్నానానికి బదులుగా, సందర్భానుసారంగా చన్నీటి స్నానం చేయడం అలవర్చుకోండి. హీటర్లను వాడినప్పుడు, టైమర్ సెట్ చేసి, అవసరమైనంత వరకు మాత్రమే ఉపయోగించాలి.

ఇస్త్రీ, వాషింగ్ మెషిన్.

బట్టలను ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఇస్త్రీ చేయడం వల్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే, వాషింగ్ మెషీన్‌ను పూర్తి లోడ్‌తో చల్లని నీటితో వాడటం వల్ల కూడా విద్యుత్ ఆదా చేయవచ్చు.

విద్యుత్ స్లాబ్‌లు, వాటి ప్రభావం.

కరెంట్ బిల్లు తగ్గించుకోవడంలో స్లాబ్‌ల అవగాహన చాలా కీలకం. ఉదాహరణకు, హైదరాబాద్‌లో మొదటి 50 యూనిట్ల వరకు రూ. 1.95 పైసలు మాత్రమే ఛార్జ్ చేస్తారు. ఆ తర్వాత 51-100 యూనిట్లకు ఒక లెక్క. 101-200 యూనిట్లకు మరో లెక్కన వసూలు చేస్తారు. ఇక్కడే వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి. 100 యూనిట్లకు ఒక్క హాఫ్ యూనిట్ (100.5 యూనిట్లు) పెరిగినా, మీరు 101 యూనిట్ల స్లాబ్‌లోకి వెళ్లిపోతారు. అదేవిధంగా, 200 యూనిట్లను దాటితే యూనిట్‌కు ఒక లెక్క. ఆపై 200 యూనిట్లు దాటినప్పుడు మినిమం ఛార్జ్ రూ. 500తో పాటు యూనిట్‌కు భారీగా ఛార్జ్ పడుతుంది.

నియంత్రణ.

ప్రతి నెలా మొదటి 20 రోజులు మీ మీటర్ రీడింగ్‌ను గమనించడం అలవాటు చేసుకోండి. దీని ద్వారా మీ వినియోగం ఎంత ఉందో తెలుస్తుంది, అవసరాన్ని బట్టి ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించుకోవచ్చు. ఒక యూనిట్ తగ్గినా కూడా పెద్ద మొత్తంలో డబ్బు ఆదా అవుతుంది. విద్యుత్ అధికారులు 31 రోజులకు బదులు 32వ రోజు బిల్లు తీసినా స్లాబ్ మారిపోయి అధిక బిల్లు వస్తుంది. కాబట్టి, డిజిటల్ రీడింగ్‌ను స్వయంగా నమోదు చేసుకోవడం ఉత్తమం.

స్మార్ట్ కొనుగోళ్లు.

ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు 5-స్టార్ రేటింగ్ ఉన్న వాటిని ఎంచుకోండి. 5-స్టార్ రేటింగ్ లేని వస్తువుల వల్ల ఏటా వెయ్యి రూపాయలు అదనంగా ఖర్చవుతుంది. అంటే ఐదేళ్లకు రూ. 5,000 అదనంగా చెల్లించాల్సి వస్తుంది. కొనేటప్పుడు కొద్దిగా ఎక్కువ ధర అయినా, దీర్ఘకాలంలో ఇది పెద్ద పొదుపుగా మారుతుంది. పొదుపుగా విద్యుత్ వాడటం ద్వారా మీ జేబుకు భారం తగ్గించుకోవడమే కాదు, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడినట్లు అవుతుంది. అనవసర వినియోగాన్ని తగ్గించుకొని స్మార్ట్‌గా పవర్ సేవింగ్ చేయండి.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### - భక్తులకు అన్నదానం చేసిన పట్లోళ్ల నరసింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులు- శ్రీరామనవమి వేడుకలకు దాతలు సహకారం అందించాలి

రంగారెడ్డి 14 మార్చి (ప్రజాదర్బార్):- షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణంలోని ఆనంద్ నగర్ కాలనీకి చెందిన పట్లోళ్ల నరసింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డి, అరుంధతి సుభాష్ రెడ్డి, మాధురి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన నరసింహారెడ్డి రామచంద్రమ్మ కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతవారం అన్నదానం చేసిన వనపల్లి యాదగిరిని కూడా పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించనున్న శ్రీరామ



వేడుకల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయుటకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసాని నర్సింలు, జి. వసంతరావు, అన్నారం రఘు గౌడ్, లక్ష్మారెడ్డి, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి. ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లన్న స్వామి ఆలయ ప్రారంభోత్సవం





జన్నారం, మార్చి 14(ప్రజాదర్బార్) జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దేవాలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గత మూడు రోజులుగా వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, నేటి రోజున స్వామివారి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఇటిక్యాల గ్రామానికి చెందిన వేద పండితులు బ్రహ్మశ్రీ గొల్లపల్లి శ్రీధరాచార్యులు, గొల్లపల్లి రామానందాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి భూమి అందించి, ఆర్థిక సహాయం చేసి అంకితభావంతో సహకరించిన దాతలను రితేష్ రాథోడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తి భావం సమాజంలో ఐక్య తను పెంపొందిస్తుందని, అన్నాడు. ఈ కార్యక్రమంలో రేండ్ల గూడ సర్పంచ్ అల్లం మాధవి - రవి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ,మాజీ సర్పంచులు , ఆశరాజ్ , వెంకటరాజం ,జన్నారం మండల బీజేపీ అధ్యక్షులు మధుసూదన్ రావు, రమేష్ గౌడ్, బెడద గోపాల్, పొనకల్ ఉప సర్పంచ్ అప్పాల బద్రి నాయక్, రాష్ట్ర నాయకులు పవన్ యాదవ్, మరియు సంతోష్ , మహేష్, సురేష్ ,రాజు , అషిఫ్, రమేష్ , భూపతి , తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రాకతో రేండ్లగూడ గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

# దంచి కొడుతున్న ఎండలకు మరింత అప్రమత్తంగా ఉండాలి

## ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి

### షాద్ నగర్ మాజీ ఏమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



కొత్తూరు, మార్చి 14 (ప్రజా దర్బార్): వేసవికాలం ప్రారంభం కావడంతో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సూచించారు. శనివారం చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని చెప్పారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో బయటికి రావడం మానుకోవాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ఆ సమయంలో ఇంటి బయట ఎక్కువసేపు ఉండకూడదని సూచించారు. వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. తరచూ నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా చూసుకోవాలని అయన వివరించారు .ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా జాగ్రత్తలు పాటిస్తే ఎండ ప్రభావం నుంచి కొంతమేర రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. వడదెబ్బ బారిన పడకుండా బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిదంగా అవసరమైన సందర్భాల్లో వైద్య సలహాలు తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.

# గ్రామానికి వెలుగుల పండుగ

## స్ట్రీట్ లైట్లు, హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన



కొందుర్గు మార్చి 14(ప్రజాదర్బార్):-గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కొందుర్గు మండలంలోని ముట్పూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలపై స్ట్రీట్ లైట్లు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని వెలుగులతో నింపే కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రతి వీధిలో చీకట్లు తొలగించి భద్రతా వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రాత్రి వేళల్లో గ్రామస్తులు సౌకర్యంగా సంచరించేందుకు, గ్రామంలో భద్రత మెరుగుపడేందుకు ఈ స్ట్రీట్ లైట్లు, హైమాక్స్ లైట్లు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి సులోచన కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. గ్రామాల్లో రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వల్ల గ్రామాలు ముందుకు సాగుతాయని తెలిపారు. ముట్పూర్ గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో చీకట్లు తొలగి వీధులు వెలుగులతో కళకళలాడనున్నాయని, దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకమామిడి అంజయ్య, ఉప సర్పంచ్ మామిడిపల్లి సరిత రవి, వార్డు సభ్యులు స్వప్న కిష్టారెడ్డి, కొయ్యల నర్సింలు, అంతిరెడ్డి, కాంతం రెడ్డి, గాలి శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగులపల్లి శివకుమార్, శ్రీనాథ్, రమేష్, మహేందర్, రాజు, చెందురెడ్డి, ప్రశాంత్, ఎం. నర్సింలు, ఎం. ప్రవీణ్, పవన్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి




సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: గృహ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి అని గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కాస అనసూర్య ప్రభుత్వని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 స్కూలు వద్ద పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. లక్షల మంది గృహ కార్మికులు, సూర్యాపేటలో 2000 పైగా గృహ కార్మికులు ఉన్నారని అన్నారు. వారికి సరైన జీతం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత కూడా లేదు అని అన్నారు. గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేట జిల్లాలో సిలిండర్లకు కొరత లేదు

## గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో లోటు రానివ్వం- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజా దర్బార్): నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిలిండర్లకు కొరత లేదని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు,గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్,సరఫరా పై ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని ఈ సందర్భంగా సమావేశంలో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు.. అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా.. స్టాక్ నిల్వ చేసినా ..చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్.ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు , ఆ బృందం హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీలు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని తేల్చి చెప్పారు. పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసిన సమయంలో గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 36 ఏ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆన్ లైన్ లో బుక్ చేసు కున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని,డెలివరీ బాయ్ లు సిలిండర్లను డైవర్ట్ చేయకుండా డీలర్ లు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని,తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, డీలర్లు భీమయ్యగౌడ్, శాంత్ కుమార్, అశోక్, ఉదయ్, దత్తాత్రేయ, భాస్కర్, శ్రీనివాస్, శాంతయ్య ,ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మృతి వనాలు ఏర్పాటు చేయాలి..!

## - హుస్నాబాద్ ప్రాంతం పోరాటాల పురిటి గడ్డ- చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ నాయకులు- మహమ్మదాపూర్ గుట్టలలో అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధులకు కమ్యూనిస్టుల ఘన నివాళి



హుస్నాబాద్ మార్చి 14 ప్రజాదర్బార్ తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టి అసువులు బాసిన ఉద్యమ నాయకులు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి తో పాటు పదిమంది హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గుట్టలలో నెలకొరిగారు.తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన మహావీరుల వర్ధంతి నేటికీ 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ హుస్నాబాద్ అద్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన నాయకులు ఈ గడ్డమీద వీరమరణం పొందడం ఎంతో గర్వకారణంగా ఉందని వారి ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు రజాకర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఎంతోమంది సాయుధ పోరాట యోదుల్లో గుర్తించదగ్గ వ్యక్తులు అనభేరి, సింగిరెడ్డి అని అన్నారు. వారికి ప్రత్యేకమైన గుర్తింపు రావడానికి ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంతంగా ఏర్పాటు చేయాలని స్మృతి వనం ఏర్పాటు చేసి ప్రభుత్వం వారికి సరియైన గుర్తింపు లభించే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు చాడా పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరజీవి కామ్రేడ్ ప్రభాకర్ రావు, సంగిరెడ్డి భూపతిరెడ్డి సహా మరో పదిమంది మహమ్మదాపూర్ వీరులను స్మరించుకున్నారు. నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, యువజన రాష్ట్ర నాయకులు మార్కా అనిల్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజకుమార్, స్థానిక ప్రజలు, రైతు సంఘాలు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి



ముధోల్, మార్చ్ 14(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ మండలం అష్ట గ్రామంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ హార్దిక స్వాగతం పలికారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన విషయాలను నమ్మకంతో రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మలుపు అని, ఈ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, సమయపాలన పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, సూపరింటెండెంట్ గీత, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ చారి, మండల విద్యాశాఖ అధికారి రమణ రెడ్డి, ఇన్విజిలేటర్లు మల్లారెడ్డి, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కోసం తప్పని తిప్పలు

## వంటగ్యాస్ కోసం క్యూ లో గంటల తరబడి వేచివుంటున్న వినియోగదారులు. ఎల్పిజి గ్యాస్, చమురు కోసం ఎవరు ఆందోళన చెందొద్దు







ఇబ్రహీంపట్నం ఆర్డివో అనంతరెడ్డి. ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి14: రాష్ట్రంలో చమురు, ఎల్పిజి గ్యాస్ కొరత ఏర్పడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద వంట గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుకింగ్ కోసం గంటల తరబడి బారులుతీరి క్యూ లైన్ లో వేచివుంటున్నారు. కాగా భారత్ గ్యాస్ తమ మొబైల్ ఫోన్ లో బుకింగ్ కాకపోవడం వలన వినియోగదారులు నేరుగా ఏజెన్సీ కార్యాలయం వద్దకు ఒక్కసారిగా పెద్ద ఎత్తున రావడంతొ అక్కడ వినియోగదారుల నుండి ఆందోళన పరిస్థితులు ఏర్పడి, అయోమయం పరిస్థితి నెలకొంది. దింతో అక్కడ ఉన్న సిబ్బందికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కాగా వెంటనే భారత్ ఏజెన్సీ సిబ్బంది ఆర్డివో అనంతరెడ్డి తో పాటు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆర్డీఓ వెంటనే అక్కడకు చేరుకొని వినియోగదారులను అదుపులోకి తీసుకవవచ్చి, వారిని క్యూ లైన్ లో వచ్చేవిధంగా కూపన్ లు ఇచ్చి అక్కడ పరిస్థితిని చక్కదిద్దరు. ఇబ్రహీంపట్నం చుట్టు ప్రాంతాలలో పెట్రోల్ బాంక్ లలో డీజిల్ కొరత కూడా ఏర్పడింది. దింతో కొంతమంది అవకాశవాదులు డీజిల్ ఉన్న పెట్రోల్ బాంక్ ల వద్ద డ్రములలో డీజిల్ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనంతరెడ్డి మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్, చమురు కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. దీనిపై ఎవరు ఆందోళన చెందొద్దు అని భారత్ గ్యాస్ బుకింగ్ టెక్నికల్ ఇబ్బందులు వల్ల మొబైల్ లో అవ్వడం లేదు. దీంతో వినియోగదారులు ఏజెన్సీ కార్యాలయం వద్దకు ఒక్కసారిగా చేరుకొని ఆందోళనకు గురైతున్నారు. కాబట్టి ఎవరు ఆందోళన చెందోద్దని తెలిపారు. అలాగే చమురు కొరతపై వస్తున్న ప్రచారంలో కూడా వాస్తవం లేదు. డీజిల్ కొరత ఏర్పడిందని, పుకార్లు సృష్టించి, అవకాశవాదులు సొమ్మును క్యాష్ చేసుకోవాలని వాద్దాంతులను సృష్టిస్తున్నారు. కాబట్టి వాద్దాంతులను ఎవరు నమ్మొద్దు. పెట్రోల్ బంక్ లలో డీజిల్ ను వాహనదారులకు తప్ప, మిగతా ఇతర డమ్ములలో డీజిల్ ను విక్రయించొద్దని పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు మా నుంచి అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజా సమస్యలపై దృష్టి

## - శివానగర్ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ అధికారులు



జిన్నారం, మార్చి 14(ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో 9వ రోజు కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురపాలక సంఘం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి చేపట్టారు.మొదటగా శివనగర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు.తదుపరి శివనగర్ ప్రాంతంలోని 10, 11 మరియు 12 వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలపై స్థానికులతో చర్చించి, మంచి నీటి పైప్‌లైన్ ఏర్పాటుపై అవసరమైన చర్యలను తీసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. నగర అభివృద్ధి పనులను కూడా ఈ సందర్భంగా సమీక్షించారు.అదే విధంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మరింత అభివృద్ధి కోసం అవసరమైన చర్యలపై చర్చించారు. అనంతరం జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని నర్సరీని పరిశీలించి వర్షాకాలంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్దన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పురపాలక సంఘం కమిషనర్ తిరుపతి, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి14: ప్రతి పేదవాడు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ లు అన్నారు. పేదోడు సొంతింటిలో సుఖంగా జీవించాలనే ఆకాంక్ష ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదనీ వారు పేర్కొన్నారు.శనివారం బోథ్ నియోజకవర్గంలోని తాంసి మండలంలో గల కప్పర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ గంద్రత్ అరుణ్ తో కలిసి (1)గట్ల ప్రీతి,రాకేష్ (2) శనగారపు భాగ్యమ్మ , లస్మాగౌడ్, (3) అరుగుల లక్ష్మీ --ఆశన్న లకు చెందిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని గృహప్రవేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి లు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు గౌరవప్రదమైన నివాసం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని అన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేస్తూ ఆనందోత్సాహాలతో సంబురాలు జరుపుకుంటున్నారాని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పండుగ వాతావరణాన్ని నెలకొల్పుతోందనీ ఆడే గజేందర్ అన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుండి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరగనుందని, ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని అన్నారు. ప్రతి పేదవాడు సొంతింటిలో సుఖంగా జీవించాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ, భద్రతతో కూడిన నివాసాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ, ,తలమడుగు మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కౌడాల సంతోష్,ఉప సర్పంచ్ నర్సింలు,వార్డు సభ్యులు ఆశన్న,ప్రభాకర్,ఆత్మ డైరెక్టర్లు గంగయ్య,గంగన్న,రామకృష్ణ మహేందర్,రాజబలి,దయానంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆశవర్కర్ల డిమాండ్ లు నెరవేర్చాలి: ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ముధోల్, మార్చ్ 14(ప్రజా దర్బార్): రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల డిమాండ్ల నెరవేర్చాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి రావాలని ఆశ వర్కర్లు శనివారం అయన నివాసంలో వినతిపత్రం అందించిన సందర్భంగా మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో ఆశ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశం లో బిజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, లేదా తాను ఆశ వర్కర్ల తరఫున మాట్లాడనున్నట్లు చెప్పారు.. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. డిమాండ్లను నెరవేర్చకపోతే ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన వారిలో సంఘ నాయకులతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి పెద్ద మొత్తంలో ఆశ వర్కర్లు ఎమ్మెల్యే నివాసానికి తరలివచ్చారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి: డా. ఉజ్వల



పినపాక, మార్చి 14, ప్రజాదర్బార్: పశువులను గాలి కుంటు (ఎఫ్ఎండీ) వ్యాధి నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ ఉజ్వల తెలిపారు. శనివారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో నిర్వహిస్తున్న గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పశువుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెందితే పశువులకు తీవ్ర నష్టం కలుగుతుందని, పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందని చెప్పారు. అందువల్ల ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పినపాకలో పదవ తరగతి విద్యార్థులకు ఫ్రూటీ జ్యూస్ పంపిణీ




పినపాక, మార్చి 14, ప్రజాదర్బార్: వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పినపాక యూత్ సభ్యులు ఫ్రూటీ జ్యూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 350 మంది విద్యార్థులకు జ్యూస్ పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాస్తూ అలసట, దప్పిక లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోగూడెం సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, కోడి రెక్కల సాయికుమార్, సోంపల్లి కుమారస్వామి, రెబ్బల పురుషోత్తం, మొగిలి ఉపేందర్, వీర మోహన్, సతీష్, సంతోష్, ప్రసాద్, రాజమళ్ళ సాంబశివరావు, , చిట్టి మల్ల సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ మేళం చిత్ర దర్శకుడు జవ్వాజి సతీష్ కు సన్మానం



కరీంనగర్, ప్రజాదర్బార్ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన "బ్యాండ్ మేళం " చిత్ర దర్శకుడు జవ్వాజి సతీష్ ని శనివారం మెట్ పల్లి పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ మాట్లాడుతూ, మన ప్రాంతం నుండి వెండి తెరపై మరో దర్శకుని తళక్కుమనడం మన అదృష్టం అన్నారు. ఈ నెల 26 న విడుదల కానున్న చిత్రం భారీ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దర్శకుడు సతీష్ మాట్లాడుతూ, నన్ను మాత్రమే కాకుండా, నేను దర్శకత్వం వహించిన సినిమాని కూడా వీక్షించి, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పుప్పాల భాను మూర్తి, తోగిటి రాజశేఖర్, కటకం వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు పీసు రాజేందర్, గోపనవేణి రమేష్, గాజనవేని మహేష్, కల్లూరి అరుణ్, గూడ కర్రోళ్ల రామ్ రెడ్డి, నందగిరి రాజేంద్రప్రసాద్, ఊళ్ళేంగల మోహన్, వెగ్గెలం చరణ్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలి

చింతపల్లి, మార్చి 14 (ప్రజా దర్బార్): ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలంలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కంకణాల వెంకట్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, రమావత్ మాంత్య నాయక్, మాదగోని కృష్ణ గౌడ్, రమావత్ శ్రీను నాయక్, ఉడుత శంకరయ్య, మెరిక సత్తి, కలగోని రజినీకాంత్, ఆలయ నిర్వాహకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ ఎన్నో మంచి గుణాలను నేర్పుతుంది




సత్తుపల్లి మార్చి 14 ప్రజాదర్బార్ న్యూస్ ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం క్రమశిక్షణ , దయ, సహనం , సేవాభావం, స్వీయనియంత్రణ వంటి ఎన్నో మంచి గుణాలను పెంపొందిస్తుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. విశ్వశాంతి లో శనివారం రంజన్ విశిష్టను తెలిపేలా ముందస్తు రంజన్ (ఈద్ ఉల్ ఫితర్) వేడుకలు నిర్వహించారు. పేదవారికి దానం అలవరించేందుకు "జకాత్" కార్యక్రమం చేశారు. ఐక్యతను పెంచేందుకు "ఇఫ్తార్ విందు" నిర్వహించారు. సర్వమత శ్రేయస్సుకోసం నమాజ్ నిర్వహించారు. రంజాన్ ప్రాధాన్యతను తెలిపే నృత్యాలు చేశారు. ఆనందం , ఆహ్లాదం పంచేందుకు "మహేంది" నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, అన్ని మతాలను గౌరవిస్తూ, మతసామరస్యం పాటించాలని సూచించారు. రంజన్ మనకు సోదరభావం, సమానత్వం, ప్రేమ, దయ, శాంతి వంటి విలువలు పెంపొందిస్తుందన్నారు. ఉపవాసం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం అల వడుతుందన్నరు. దేవునికి దగ్గర కావటానికి, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రార్థనలు దోహద పడతాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో స్కూటీని బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి



ఆర్మూర్ మార్చి 14 (ప్రజాదర్బార్ ) ఆర్మూర్? మండల్ పిప్రి గ్రామంకు దగ్గర అతివేగం ఇద్దరి ప్రాణాలను తీసింది. రోడ్లపై వేగంగా వెళ్లి ఇతర ఇతరుల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని పోలీసులు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ కొందరు పెడచెవిన పెడుతున్నారు. వారి ర్యాష్? డ్రైవింగ్? కారణంగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. పిప్రి ప్రాంతంలో. ఆటో డ్రైవర్ అజాగ్రత్త అతివేగం కారణంగా ఇద్దరు శ్రీనివాస్, విజయ్,లు దుర్మరణం పాలయ్యారు. పిప్రి గ్రామం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. ఓ ఆటో డ్రైవర్? అతివేగంగా తన ఆటోతో పిప్రి వైపు వస్తూ. గ్రామ సమీపంలో ఓ స్కూటిని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూశారు. అనంతరం మృతదేహాలను ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించినట్లు ఆర్మూర్? ఎస్?హెచ్?వో సత్యనారాయణ గౌడ్?, తెలిపారు.

### ఒంటిపూట బడులు....

# పిల్లలను కనిపెట్టాలి ఓ కంట...





మిర్యాలగూడ మార్చి 14 (ప్రజా దర్బార్):– రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఉదయం 10 గంటలకే భానుడు భగభగ మండుతున్నాడు. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈనెల 16 నుంచి ఒంటి పూట బడులను ప్రారంభించింది. మధ్యాహ్నం సెలవు కావడంతో పిల్లలు ఆటలాడెందుకు బయటకు వెళ్తుంటారు. ఒక్కోసారి ఆనందం వెన్నంటే విషాదాలు పొంచి ఉండే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించి పిల్లల విషయంలో ప్రభుత్వంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఒంటిపూట బడుల సమయంలో పిల్లలు సరదాలకు అలవాటు పడి తల్లిదండ్రులు వారించి వారించిన ఇంటిపట్టున ఉండేందుకు సుకుమత చూపరు. ఇంట్లో చెప్ప పెట్టకుండా సరదా కోసం బయటకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువ వారిని ఓ కంట కనిపెట్టాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్నం పాఠశాలలకు సెలవు కావడంతో పిల్లలు స్నేహితులతో కలిసి బావులు ,చెరువుల్లో ఈత కొట్టేందుకు, నేర్చుకోవడానికి వెళ్తుంటారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందనే విషయం తల్లిదండ్రులు గ్రహించాలి. ఈత నేర్చుకునే క్రమంలో బావులు, చెరువులు, కుంటలు ,వాగులు లోతును అంచనా వేయక అందులోకి దిగుతారు. తీరా దిగాక లోతు ఎక్కువగా ఉండడం మట్టి పేరుకుపోయి ఉండడం తదితర కారణాలవల్ల చిన్నారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది .తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే ఈత నేర్చుకోవాలి. ఎండలో తిరగడం వలన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. వడదెబ్బకు గురవడంతో జ్వరం వంటివి రావచ్చు. కాబట్టి వాళ్లని నీడ పట్టుకునే ఉండేలా చూడాలి. ద్విచక్ర వాహనాలు సైకిళ్లు అంటే పిల్లలకు ఇష్టం ఎక్కువ. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వాటిని నడుపుతూ రోడ్డెక్కితే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. వాటికి దూరంగా ఉండాలి అవసరమైతే పెద్దలు పక్కనే ఉంటూ వాటిని నడపడం నేర్పాలి. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. కాబట్టి ఏ మాత్రం అప్రమత్తంగా లేకున్నా అనుకోని విషాదాన్ని తల్లిదండ్రులు మోయాల్సి ఉంటుంది.

# ఉపాధి హామీ పనులపై దేశ వ్యాప్తంగా ఉద్యమం కూలీల డబ్బులు వెంటనే విడుదల చేయాలి



కొండపాక (ప్రజాదర్బార్) మార్చి 14 : గత ఐదు వారాలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ ఆందోళన వ్యక్తం చేశారు. కొండపాక మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం కూలీలతో రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ...మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పేరు మార్చి విబిజిరామ్ జీ పేరుగా మార్చుతూ కేంద్రం 90%, రాష్ట్రం 10%. నిధులను భరించే నిబంధనలను మార్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%, రాష్ట్రశీ 40%నిధులను భరించాలనే దానితో రాష్ట్రాలల్లో ఆదాయంలు తగ్గుతున్న తరుణంలో అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్యగా ఉన్నదని దుయ్యబట్టరు. అలాగే గత ఐదు వారాల నుంచి కూలీ పనులు చేస్తున్న కూలీల బకాయి డబ్బులు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ కూలీ 307కాకుండా 800ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధిపనికి ఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పని ప్రదేశంలో రోజు కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకేట్ లు అ వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి హామీ పథకంను బీజేపీ నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని దీన్ని నిరసిస్తూ ఈ నెల 20వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉపాధిపై నిరసనలు, ధర్నాలు కలెక్టర్ వద్ద ధర్నాలకు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారం అభినందనీయం

### - రిటైర్డ్ ఉద్యోగుల నూతన భవన ప్రారంభోత్సవం

**మునగాల, మార్చి 14(ప్రజా దర్బార్)** మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయం ఎదురుగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన భవనాన్ని శనివారం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతన భవన నిర్మాణ స్థలానికి 10 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చిన కుర్ర శ్రీరామచంద్రమూర్తి – తులసమ్మ దంపతులకు, మరియు భవన నిర్మాణానికి విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులలో కొంత ఆలస్యం జరుగుతుందని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులం అందరం కలిసి ఏకతాటిపై ఉద్యమం చేస్తే మనకు రావాల్సిన బెనిఫిట్స్ సాధించుకోగలుగుతామని అన్నారు. పెన్షనర్ల ప్రధాన సమస్యలు ఇన్సూరెన్స్ పెన్షన్ బకాయిలు విడుదల లో ఆలస్యం చేస్తున్నారని అన్నారు. పెన్షనర్లకు హెల్త్ కార్డులు వైద్య సదుపాయాల సమస్యలు పీఆర్సీ అమలు మరియు కుటుంబ పెన్షన్ మార్పులలో ఇబ్బందుల వలన సమస్య ఎక్కువ అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఐకాస ద్వారా మౌన దీక్షల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. అందుకే పెన్షన్లు అందరూ ఐక్యంతో పోరాడి మన సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ లింగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసింహారావు మండల అధ్యక్షుడు అప్పారావు, సంజీవరావు, ఓరుగంటి రవి, రిటైర్డ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ.రైల్వే టెండరు ప్రకటనల వివరాలకు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును.

**టెండర్ ప్రకటన** PUB2103

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా తేదీ:13-04-2026, గం.11-30 వరకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నెం. హై-ఎస్‌జి-36-2025-26-40. పని పేరు: హైదరాబాద్ డివిజన్: సిగ్నలింగ్ ఏర్పాట్లను ఇంటర్‌లాకింగ్ ఎల్‌సి నెం.103 కిమీ నెం.194/800-900 జిడబ్ల్యుడి-పిడిఓ స్టేషన్ల మధ్య చేపట్టాల్సి ఉంటుంది. అంచనా విలువ: రూ.1,10,38,448.54 ఇఎండి: రూ.2,05,200/-

సీనియర్ డివిజన్ అండ్ టెలికమ్ ఇంజనీర్, హైదరాబాద్

**నెం.డిఇఇ-జిఎస్-బిజడ్‌ఎ-37-2025-26 ( https://ireps.gov.in ద్వారా)** PUB2105

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఓపెన్ టెండర్/ సింగిల్ పాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్ విధానం ద్వారా ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నెం.బిజడ్‌ఎ-జిఎస్‌యు-ఇఎల్‌ఇసి-37-2025-26, తేది:06-0362026, పని వివరణ: బిజడ్‌ఎ డివిజన్- బిజడ్‌ఎ డివిజన్-డిజైన్, తయారీ, సరఫరా, ఇన్‌స్టాలేషన్ మరియు కమిషనింగ్ 10 నెంబర్ల యొక్క లిఫ్టులను అమృత్ భారత్ స్టేషన్లలో భాగంగా (టిఇఎల్(3), ఇడివి(3), టిడిడి(2), జిఎవిఎల్(2) కొత్త 12ఎం ఎఫ్‌ఓబిల కొరకు చేపట్టాల్సి ఉంటుంది. టెండర్ విలువ: రూ.27621220.00 ధరావత్తు (ఇఎండి) : రూ.288100.00/-, సిటిఎస్: రూ.00, పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 270 రోజులు, టెండర్ ఫామ్ ధర: నిల్, ముగింపు తేదీ& సమయం: 31-03-2026, గం.15-00 వరకు

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి. https://ireps.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించి పొందవచ్చును.
2) ధరావత్తును కచ్చితంగా నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్ వే ద్వారా అనగా అన్ని రకాల సదుపాయాలతో పాటుగా ఐఆర్‌ఇపిఎస్ (లేదా) బ్యాంక్ గ్యారంటీ ద్వారా బిడ్ సెక్యూరిటీ ద్వారా పిఎఫ్‌ఎ/సిఓఎస్/ఎస్ వద్ద సమర్పించాల్సి ఉంటుంది.
3) టెండరర్లు వారి యొక్క ఆఫర్లను ఆన్‌లైన్ విధానంలో మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది / బిడ్డింగ్ పీరియడ్ టెండర్ ముగింపు తేదీ నుంచి పదిహేను రోజుల్లోపు మాత్రమే ఉంటుంది.
4) టెండరర్లు కచ్చితంగా సవరణలు ఉన్నట్లయితే (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) టెండర్ సమర్పణ వరకు/ బిడ్డింగ్ పీరియడ్ వరకు చూడాల్సిందిగా కోరడమైనది.

చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, విజయవాడ

**ఇ-టెండర్ ప్రకటన నెం.ఎస్-ఎస్‌జి-36 -2025-26-స్మోక్-43, తేది:10-03-2026** PUB2106

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున సీనియర్ డిఎస్‌టిఇ/ఎన్ఇడి వారు దిగువ పేర్కొన్న పని నిమిత్తం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నెంబర్ మరియు తేది: ఎస్-ఎస్‌జి-36-2025-26-స్మోక్-43, తేది:10-03-2026, పని పేరు: అన్ని రిలే రూమ్స్‌లో ఆస్పిరేషన్ రకం స్మోక్ డిటెక్షన్ సిస్టమ్‌ను నాందేడ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్ట్ యొక్క అంచనా విలువ: రూ.6,89,80,694/- బిడ్ సెక్యూరిటీ : రూ.4,94,900/- పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 12 నెలలు

బిడ్ ముగింపు తేది (బిడ్ డ్యూ తేది): 02-04-2026, గం.15-00
బిడ్ ప్రారంభం తేది: 02-04-2026, గం.15-00 తర్వాత
ఆఫర్ గడువు: బిడ్ ముగింపు తేది నుంచి 60 రోజులు
టెండర్ బుక్‌లెట్ యొక్క ధర: రూ.0/-

అన్ని బిడ్డింగ్ ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంటాయి, మాన్యువేల్ ఆఫర్లు ఈ యొక్క టెండర్‌కు సంబంధించి అనుమతించబడవు. ఇంకను పూర్తి వివరాల కోసం దయచేసి www.ireps.gov.in వద్ద సందర్శించి పొందవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్& టెలికం ఇంజనీర్, నాందేడ్

**ఇ-టెండర్ ప్రకటన నెం.ఎస్-ఎస్‌జి-36-2025-26-విహెచ్‌ఎఫ్-45, తేది:11-03-2026** PUB2107

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున సీనియర్ డిఎస్‌టిఇ/ఎన్ఇడి వారు దిగువ పేర్కొన్న పని నిమిత్తం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. టెండర్ నెంబర్ మరియు తేది: ఎస్-ఎస్‌జి-36-2025-26-విహెచ్‌ఎఫ్-45, తేది:11-03-2026, పని పేరు: విహెచ్‌ఎఫ్ సెట్లకు సంబంధించి టెలికమ్ ఏర్పాట్లను ఆడియో/వీడియో రికార్డింగుల ద్వారా నాందేడ్ డివిజన్ పరిధిలో చేపట్టాల్సి ఉంటుంది. ప్రాజెక్ట్ యొక్క అంచనా విలువ: రూ.1,18,78,127/- బిడ్ సెక్యూరిటీ : రూ.2,09,400/- పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 12 నెలలు

బిడ్ ముగింపు తేది (బిడ్ డ్యూ తేది): 02-04-2026, గం.15-00
బిడ్ ప్రారంభం తేది: 02-04-2026, గం.15-00 తర్వాత
ఆఫర్ గడువు: బిడ్ ముగింపు తేది నుంచి 60 రోజులు
టెండర్ బుక్‌లెట్ యొక్క ధర: రూ.0/-

అన్ని బిడ్డింగ్ ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in వద్ద అందుబాటులో ఉంటాయి, మాన్యువేల్ ఆఫర్లు ఈ యొక్క టెండర్‌కు సంబంధించి అనుమతించబడవు. ఇంకను పూర్తి వివరాల కోసం దయచేసి www.ireps.gov.in వద్ద సందర్శించి పొందవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్& టెలికం ఇంజనీర్, నాందేడ్

**ఇ-టెండర్ ద్వారా ఆహ్వానం ప్రకటన (http://ireps.gov.in ద్వారా)** PUB2108

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం టెండరింగ్‌ను సింగిల్ పాకెట్ విధానం ద్వారా నిర్వహించేందుకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.01, ఎన్‌ఐటి నెం.02-2025-26-ఇ-జిఎస్-సిఎస్ 11.03.2026, పని పేరు: టెండర్ నెం.02-2025-26-ఇ-జిఎస్-సిఎస్, బెల్లంపల్లి: ఆగ్‌మెంటేషన్/అప్‌గ్రేడేషన్ ఫ్రైట్ వ్యాగన్ మెయింటెనెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు-ఎలక్ట్రికల్ ఏర్పాట్లు-గురించి. అంచనా విలువ రూ.1,63,07,387.40/- ఇఎండి (రూ.ల్లో): 231500.00/- డాక్యుమెంట్ ధర (రూ.ల్లో): నిల్, పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 6 నెలలు, ముగింపు తేది: 02-04-2026, గం.15-00

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి http://ireps.gov.inవెబ్‌సైట్ వద్ద సందర్శించగలరు.
2) ధరావత్తు చెల్లింపు మరియు టెండర్ డాక్యుమెంట్ ధరను నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ద్వారా ఐఆర్‌ఇపిఎస్ ద్వారా అందుబాటులో ఉన్న సదుపాయం ద్వారా చెల్లించబును.
3) టెండరర్లు వారి యొక్క ఆఫర్లను ఆన్‌లైన్ విధానం ద్వారా టెండర్ సమర్పణ కాలపరిమితి యందు అనగా టెండర్ ముగింపు తేదీ కంటే పదిహేను రోజుల్లోపు సమర్పించాల్సి ఉంటుంది.
4) టెండరర్లు ఏదైనా సవరణ (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే) ఉన్నట్లయితే టెండర్ సమర్పణ కాలపరిమితి వరకు మాత్రమే పరిశీలించాల్సి ఉంటుంది.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్స్, సికింద్రాబాద్

**టెండర్ నెం.08-టీఎస్ఎండి-ఎంఎల్‌వై-25-26, తేది:12-03-2026** PUB2110

డిఇఇ/టీఎస్ఎండి/ఎంఎల్‌వై వారు భారత రాష్ట్రపతి కొరకు మరియు తరఫున టెండర్ నెం.08-టీఎస్ఎండి-ఎంఎల్‌వై-25-26, తేది:12-03-2026 ప్రకారం, ముగింపు తేది:07-04-2026, గం.15-00 వరకు. బిడ్డర్లు వారి యొక్క ఒరిజినల్/ రివైజ్ చేయబడిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. మాన్యువేల్ ఆఫర్లు అనుమతించబడవు ఈ టెండర్‌కు సంబంధించి మరియు అలాంటి మాన్యువేల్ ఆఫర్ ఒకవేళ వచ్చినా కూడా పట్టించుకోబడదు.

1. పని వివరాలు: హెచ్‌వైబి డివిజన్: టీఎస్ఎండి/ ఎంఎల్‌వై: అప్‌గ్రేడేషన్/ డెవలప్‌మెంట్ మెయింటెనెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు మెయింటెనెన్స్ సదుపాయాలు వందేభారత్ ట్రైన్స్ కోసం నిర్వహించబడును. అడ్వర్టయిజ్ చేయబడిన టెండర్ ధర: రూ.40,43,806/- ఇఎండి(రూ.): 80,900/- పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 12 నెలలు, ముగింపు తేది: 07-04-2026

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండర్ యొక్క పూర్తి వివరాలు కనిపించే నోటీస్ బోర్డు యొక్క లొకేషన్: డిఇఇ/టీఎస్ఎండి/ఎంఎల్‌వై యొక్క కార్యాలయం, మౌలాలి, సికింద్రాబాద్-500047.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టీఎస్ఎండి/ ఎంఎల్‌వై
A2669

తదుపరి టెండరు నిబంధనలు మరియు వివరాలు మరియు టెండరు పత్రాల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.

# గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 14( ప్రజా దర్బార్): గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు గద్వాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే హెలిపాడ్ నుంచి కళ్యాణ వేదిక వద్దకు చేరుకునే మార్గంలో పటిష్ట పోలీసు బందోబస్తును నియమిం చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హెలిక్యాప్టర్లో గద్వాలకు చేరుకున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్ర తినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్క లు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వా గతం పలికారు. అక్కడి నుంచి ఐజ రహదారిలో ఉన్న వివాహ వేదిక వద్దకు పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు సాద రంగా స్వాగతం పలికారు. ఇంటిలిజెన్సీ అధికారులు, పోలీస్ బందోబస్తుతో కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సీఎం ఆశీర్వాదం తీసుకున్నారు. ముఖ్య మంత్రి రాకతో వివాహానికి వచ్చిన అశేష జనం సందడి చేయగా సీఎం రేవంత్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ నమస్కరించారు. అనంతరం కల్యాణ వేదిక పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ లో సీఎంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెళ్లి విందు ఆరగిం చారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికా రులు వీడ్కోలు పలికారు. ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశు సంవర్ధక, క్రీడలశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 14, ప్రజాదర్బార్: నిజాంసాగర్,మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని శనివారం పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందే చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీలు నిర్వహించి పరీక్ష కేంద్రంలోనికి పంపించారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పదో తరగతి పరీక్షలు రాసేందుకు 183 మంది విద్యార్థులకు గాను 183 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాజరైనట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ఆదర్శ పాఠశాలలో సెంటర్ "ఏ"లో 170 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 169 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ తిరుపతిరెడ్డి తెలిపారు. ఒక విద్యార్థి గైరాజరైనట్లు చెప్పారు. సెంటర్ "బి" లో 152 మంది విద్యార్థులకు గాను 151 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని,ఒకరు గైరాయినట్లు చెప్పారు. నిజాంసాగర్,మహమ్మద్ నగర్ మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. స్థానిక ఎస్ఐ శివ కుమార్ ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాటు చేశారు.

# వైద్య సిబ్బంది బాధ్యతా యుతంగా పనిచేయాలి



కల్వకుర్తి మార్చి14(ప్రజాదర్బార్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులను ప్రేమగా పలకరించి వారి రోగాలను గుర్తించి సరైన వైద్యం చేయాలని డిఎంహెచ్ఓ రవికుమార్ నాయక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మిషన్--99 రోజుల కార్యక్రమం సందర్భంగా శనివారం నాడు రఘుపతిపేట,తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్పెషాలిటీ ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గైనకాలజీ, పిడియాట్రిక్, జనరల్ మెడిసిన్, డెంటల్ మరియు కంటి వైద్య నిపుణుల సేవలను అందుబాటులో ఉంచారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒకేచోట వివిధ విభాగాల నిపుణ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం ఈ శిబిరాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ రవి కుమార్ నాయక్ శిబిరాల్లో అందిస్తున్న వైద్య సేవల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ప్రత్యేక వైద్య చికిత్సలు, మందుల పంపిణీ విధానం, రిజిస్టర్ నిర్వహణ, రోగుల నమోదు వివరాలు వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. అలాగే వైద్య సేవలు పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేయాలని ఆయన వైద్యులకు, సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ స్పెషాలిటీ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ రవికుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, పర్యవేక్షణ అధికారులు, సూపర్ స్పెషాలిటీ వైద్యుల బృందం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన జమ్మికుంట మునిసిపాలిటి.. మునిసిపల్ చైర్మెన్ దిలీప్..



హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, మార్చి 14(ప్రజాదర్బార్): రాష్ట్రంలో ఇంటి పన్నువసూళ్ళలో ఇప్పటి వరకు రెండు పర్యాయాలు ఇంటి పన్నులు పూర్తి చేయడం ఒక చరిత్ర అని, అది జమ్మికుంట మునిసిపాలిటిలో చేయడం గర్వకారణమని జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను వసూళ్ళలో పూర్తి చేసి, ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చ్ 31ర్ పూర్తికాక ముందే ఈ నెల 13న పూర్తి చేసి ఒక చరిత్రను సృష్టించడం గర్వకారణమని అయన అన్నారు. మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. చరిత్ర సృష్టించిన మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్ మరియు సూపర్ వైజర్లు వికాస్, రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, వాణి, శ్రీనివాస్, సానిటర్ ఆఅ-ంజూవష్శీతీ జూ మహేశ్, దీ సదానందశీ లతో పాటు వార్డ్ ఆఫీసర్లకు, మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# ఏప్రిల్ 19న కిస్మత్పూర్‌లో హిందూ మహాసమ్మేళనం

## గ్రామ పెద్దలు,యువకుల సమావేశంలో నిర్ణయం - 2000 మంది పాల్గొనేలా ఏర్పాట్లు



రాజేంద్రనగర్,మార్చి14(ప్రజాదర్బార్)కిస్మత్పూర్‌లో ఏప్రిల్ 19వ తేదీన హిందూ మహాసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు,యువకులు తెలిపారు. కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు. శనివారం కిస్మత్పూర్‌లోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమిటీ హాల్లో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దలతో పాటు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ మహాసమ్మేళనం నిర్వహణపై చర్చించారు. అనంతరం గ్రామ పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఏప్రిల్ 19న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. దాదాపు 2000 మంది పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేసి హిందూ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. సమావేశంలో గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన కారల్ మార్క్స్

# సమాజాన్ని కదిలించే శక్తి మార్క్స్

## సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



ప్రజాదర్బార్, కరీంనగర్ : ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి కొనియాడారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రాభవన్లో కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 1846లో జర్మన్ భావజాల గ్రంథం ద్వారా నూతన సిద్ధాంతమైన గతితార్కిక భౌతిక సూత్రాలను ప్రతిపాదించిన గొప్ప తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, కారల్ మార్క్స్ అని కొనియాడారు. అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించే వాడే నిజమైన అదృష్టవంతులని తన జీవితం మొత్తం సర్వస్వాన్ని ప్రజల సంతోషానికి అంకితం చేసిన గొప్ప దార్శనికుడు కారల్ మార్క్స్ అని గుర్తు చేశారు. ప్రతి పోరాటంలో మార్క్స్ మార్గదర్శకంగా కనిపిస్తాడని, ప్రపంచ ప్రఖ్యాత సిద్ధాంతవేత్త చారిత్రక భౌతిక వాదం, వర్గ పోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప. అనే పిలుపుతో రాయబడ్డ కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ ప్రఖ్యాతి చెందిందన్నారు. కార్మిక వర్గానికి వెలుగు బాటలు వేసిందన్నారు. 25 ఏళ్ల సమయాన్ని వెచ్చించి పెట్టుబడిదారి విధానాన్ని కూల్చివేసే పెట్టుబడి గ్రంథాన్ని పూర్తి చేశారని, ఇది కార్మిక వర్గానికి కార్మిక వర్గం చేతికి నూతన ఆయుధాన్ని ఇచ్చిందన్నారు. ఆయన మరణించి 143 సంవత్సరాలు గడిచినప్పటికీ మానవాళిపై ఆయన ప్రభావం ఇంకా పెరుగుతూనే ఉందన్నారు. ప్రస్తుతం దోపిడి వర్గాలు మార్క్సిజం లేదని వాదిస్తున్నప్పటికీ కోట్లాది కార్మికులు, పిడిత ప్రజలు తమ విముక్తి కోసం. మార్క్సిజాన్ని అనుసరిస్తున్నార న్నా రు. ఇప్పటికీ మార్క్సిజమే సమాజాన్ని ముందుకు నడిపించగలదని చరిత్ర నిరూపించిందన్నారు. యుద్ధాలు, సంక్షోభాలు, అసమానతలు ఇవన్నీ యాదృచ్ఛికంగా వచ్చేవి కావని, అవి సమాజంలోని ఆర్థిక నిర్మాణాలతో ఇమిడి ఉంటాయని శాస్త్రీయంగా వివరించి నిరూపించిన మేధావి మార్క్స్ అన్నారు. ఒక వ్యక్తి ఆలోచనలు శతాబ్దాల పాటు ప్రపంచాన్ని ప్రభావితం చేయడం సాధారణ విషయం కాదన్నారు. మార్క్స్ ఒక వ్యక్తి కాదని సమాజాన్ని కదిలించే నిత్య నూతన చోదక శక్తి అని కొనియాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హరించి వేస్తూ పెట్టుబడిదారుల కోమ్ముకాస్తుందన్నారు అన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం, విత్తన చట్టం తెచ్చి రైతులను భూమి నుండి వేరు చేసే కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీల పొట్టగొట్టే వి బి జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లుగా తయారుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. కరల్ మార్క్స్ స్ఫూర్తితో నిరంతర అధ్యయనం, త్యాగ నిరతితో జిల్లాలో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్. నాయకులు గజ్జల శ్రీకాంత్, తిప్పారపు సురేష్, కాంపెల్లి అరవింద్, రాయికంటి శ్రీనివాస్, అజయ్, రాజ్ కుమార్, అరవింద్, అశోక్, రాకేష్, ఆకాష్ పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో.



జోగులాంబ గద్వాల జిల్లా మార్చి 14 (ప్రజా దర్బార్ ): గద్వాల గద్వాల వెంకంపేట గ్రామంలో ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వేసవి శిబిరం ముగింపు కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.మీనాక్షి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పని చేస్తేనే శ్రమ విలువ తెలుస్తుందని సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత క్రమశిక్షణ మరియు సేవా భావం పెరుగుతాయి అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు చేసిన సేవలను ఆమె అభినందించారు. శిబిరం సందర్భంగా గ్రామంలో పరిశు భ్రత కార్యక్రమాలు మొక్కలు నాటడం యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. జగన్ మోహన్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో కౌన్సిలర్ ఎం. చిన్న రాములు,ప్రిన్సిపాల్ డా.ఎ.మీనాక్షి తో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ , అధ్యాపకులు ఎం.దౌజా, ఎం. సమత,ఎం.వనిత,గ్రామ యువకులు హరినాథ్ రెడ్డి,నరేష్ మరియు మాజీ కౌన్సిలర్ రాంచంద్ర య్య,గ్రామ ప్రజలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదో తరగతి పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు

మెదక్ ప్రతినిధి, మార్చి 14:( ప్రజా దర్బార్ )మెదక్ జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా సర్ధనలోని ప్రభుత్వ పాఠశాల, మెదక్ పట్టణంలోని సిద్ధార్థ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ శనివారం పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరపున విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో దీమా సెక్షన్ 163 (పూర్వం 144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించినట్లు చెప్పారు. చీటీలు పంపించడం, ప్ర అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.( పరీక్షల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, పరీక్షల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు.

# కాటమయ్య గౌడ సంఘ ఆధ్వర్యంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాప కార్యక్రమం,



ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి,14,జగదీర్ గుట్ట కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వనాథం పంతులు బృందం హోమం నిర్వహించి ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు కార్యక్రమంలో కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్ ధైర్యంగా నిలబడి కాటమయ్య గౌడ సంఘం స్థాపన చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు టిసిఎస్ మద్దు నగర్ ఎన్టీఆర్ నగర్ శ్రీనివాస్ నగర్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ డైరెక్టర్స్ కె విటల్ గౌడ్ డి సాయిల్ గౌడ్ పి మహేష్ గౌడ్ మురళి గౌడ్ గౌడ సంఘం సభ్యులు మహిళలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షులు బింగి ఇంద్ర శ్రీహరి గౌడు కు ఘనంగా సన్మానించారు టిసిఎస్ గౌడ సంఘం అధ్యక్షులు ఓబీసీ రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల సంఘాలను కుల వృత్తుల రక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపుతుందని జగద్గిరి గుట్టలో కాటమయ్య గౌడ సంఘానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్ ఆశీర్వాదములతో గౌడ వృత్తి కులవృత్తి ముందుకు కొనసాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ దళిత సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ కిషన్ రావు పద్మశాలి సంఘం మనోజ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు పెరుగుతున్న గ్యాస్ ధరలతో ఇబ్బందులు

## -భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు విరుద్ధం
## -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 14** :యుద్ధాల పేరుతో ప్రజలపై భారాలు మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం ఆపాలని,అందరికీ వంట గ్యాస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.శనివారం భువనగిరిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... భారత్--అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు.అమెరికా విధించిన సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం గట్టి వైఖరి అవలంబించలేదని,దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడిందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ధోరణి లొంగుబాటు రాజకీయాల కారణంగా ఈ వాణిజ్య ఒప్పందం దేశానికి అగ్ని పరీక్షగా మారిందని పేర్కొన్నారు.ఈ ఒప్పందం వల్ల దేశీయ పరిశ్రమలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ముఖ్యంగా రైతులు,చిన్న వ్యాపారులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.దిగుమతులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం




చేశారు.అలాగే ఆలేరు మండలం కొలనుపాకలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చెడ చంద్రయ్య,రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు,కురిమిద్ద శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్,కళ్లెం కృష్ణ,కొల్లూరి రాజయ్య,బండి జంగమ్మ,బచ్చనగోని గాలయ్య,చెక్క వెంకటేష్,పేరబోయిన మహేందర్,ఉప్పల ముత్యాలు,పల్లె శేఖర్ రెడ్డి,చిగుర్ల లింగం,ఏశాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దూర ప్రయాణాలకు చెక్...
# మునగనూరులో సబ్ రిజిస్ట్రేషన కార్యాలయం

## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**తుర్కయంజాల్, మార్చి 14 (ప్రజాదర్బార్)**ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ మునగనూరులో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి , సబ్ రిజిస్ట్రార్ అధికారి విజయ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు దగ్గర చేయడం కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. తుర్కయంజాల్, మన్నెగూడ, రాగన్నగూడ, కమ్మగూడ, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి, సాహెబ్‌నగర్ తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు ఇకపై రిజిస్ట్రేషన్ సేవలు సమీపంలోనే అందుబాటులో ఉంటాయని




చెప్పారు.ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ పనుల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త కార్యాలయం ప్రారంభంతో స్థానిక ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. వేగంగా రిజిస్ట్రేషన్ సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోషిక ఐలయ్య, కొత్త కురుమ మంగమ్మ, వేముల అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంజయ్య, రాగ్యా నాయక్, రేవల్ల యాదగిరి, వద్దీగల్ల బాబు, నర్సింగ్, అధికారులు, నాగభూషణ్ చారి, రోహిత్, సరిత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మద్దికుంటలో మంచి నీటి బోరు మరమ్మత్తు పనులు

**రామారెడ్డి, 14 మార్చి, ( ప్రజాదర్బార్ )**:రామారెడ్డి మండలం ,మద్దికుంటలో బోరు మరమ్మ త్తు పనులు ఊపందుకున్నాయి.సర్పంచ్ మనిషా పర్యవేక్షణలో గ్రామీణుల సమస్యలకు శాశ్వత పరిష్కారం! మద్దికుంట గ్రామంలో బోరు మరమ్మ త్తు పనులు ఫుల్ స్పీడ్‌లో జరుగుతున్నాయి. గ్రామసభ సర్పంచ్ తాండ్ర మనిషా రామస్వామి పర్యవేక్షణలో ఈ పనులు సజీవంగా సాగుతున్నా యని తెలిపారు. గ్రామంలో దీర్ఘకాలం నుంచి బోరుల సమస్యలతో బాధపడుతున్న రైతులు, గృహిణులు ఇప్పుడు బాగా సంతోషిస్తున్నారు. శనివారం మద్దికుంట గ్రామంలో మాట్లాడుతూ, సర్పంచ్ మనిషా రామస్వామి, గ్రామంలోని పలు ప్రదేశాల్లో బోరులు దెబ్బతిని, నీటి సరఫరా ఆగిపో యింది. ఇప్పుడు పంచాయతీ ప్రభుత్వం నిధుల తో మరమ్మత్తు పనులు చేపట్టాం. పలు బోరులకు మరమ్మత్తు చేస్తామని చెప్పారు. ఇప్పటికే బోరుల పనులు పూర్తయ్యాయి. మిగిలినవి రెండు వారా ల్లోపు అయిపోతాయి అని చెప్పారు.ఈ పనులతో మద్దికుంట గ్రామంలో తాగునీరు, లోతైన ఉపశ మనం కలుగుతుందన్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్లు, కాలువల సమీపంలో



ఉన్న బోరులు ప్రత్యేకంగా దెబ్బతిన్నాయి.వర్షాలు, సూర్యరశ్మి, సాంకేతిక కారణాల వల్ల సమస్యలు తలెత్తాయని అన్నారు. సర్పంచ్ మనిషా గత సమావేశంలో ఈ అంశంపై పంచాయతీ సమావేశాల్లో చర్చించి, ఇప్పుడు చుట్టుముట్టులు పూర్తి చేశారు. గ్రామస్థ లు ఈ ప్రయత్నాన్ని మొత్తం స్వాగతించారు. ఎక్కువ కాలం నీటి కొరతతో బాధపడ్డాం. సర్పంచ్ మంచిపని చేసేశారు. ఇక మా గ్రామం పచ్చగా మారుతుంది అంటూ రైతులు, చెప్పుకున్నారు. గ్రామంలోని మహిళలు ఈ మరమ్మత్తు పనులు చూసి సంతోషంగా ఉన్నారు.రామారెడ్డి మండలం ఇటీవల పంచాయతీ ఎన్నికల తర్వాత అభివృద్ధి కార్యక్రమాల్లో ముందంజలో ఉందంటున్నారు. మద్దికుంటలో ఇక ముఖ్యమైన పనులు రంగంలోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదక్షతకు మరో ఉదాహరణగా మద్దికుంట మారింది.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**బాన్సువాడ : నసురుల్లాబాద్, మార్చి 14: ప్రజాదర్బార్.**అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న చలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు జె. రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం నసురుల్లాబాద్ పట్టణ కేంద్రంలో అంగన్‌వాడీ సెక్టార్ లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జె. రవీందర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి కనీసం రూ.26 వేలు వేతనం, ఉద్యోగ భద్రత, పదవీ విరమణ అనంతరం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తక్షణమే పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా మార్చడం, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్ ప్రాంతాల సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వజ్ర,రాధా, సుజాత, సంఘమణి, గౌరమ్మ, శివజ్యోతి, తదితరులు, పాల్గొన్నారు.



# సేవ్ ది కొత్త చెరువు... ప్రకృతి ని కాపాడుదాంహో

**మాడ్గుల మార్చి 14(ప్రజాదర్బార్)**హొఅప్పారెడ్డి పల్లి గ్రామంలో కబ్జాకు గురవుతున్న చెరువును కాపాడాలంటూ గ్రామానికి చెందిన గోవింద్ శ్రీధర్ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఇరిగేషన్ అధికారులు వచ్చిన మరుసటి రోజు నుంచే అలుగుకు అడ్డంగా కట్టలు వేశారు. అధికారులు తమ చేతిలోని కీలుబొమ్మలు అన్నట్లుగా కబ్జాదారులు తమ పని తాము చేసుకుంటూ అధికారులకే సవాలు విసురుతున్నారని చెరువును కాపాడి ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని అంటూ పోస్టర్ను చెరువు అలుగు వద్ద పెట్టి గోవింద్ శ్రీధర్ చేస్తున్న వినూత్న నిరసన కైనా అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే..



# రంజాన్ కిట్ల పంపిణీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల కు అవమానం... కౌన్సిలర్లు

**తాండూర్ మార్చి 14( ప్రజా దర్బార్ )** రంజాన్ తోఫా కిట్ల పంపిణీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కాంగ్రెస్ నాయకులు, అధికారులు వివక్ష చూపారని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇర్షాద్, అనిల్ కుమార్, యోగానంద్ నాయకులు సంతోష్ గౌడ్, ఎజాజ్, ఇంతియాజ్ మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే రాజకీయాల్లో ఉన్న ఎమ్మెల్యే మాటలు ఒట్టివేనని తేలిపోయిందని రంజాన్ కిట్ల పంపిణీలో మున్సిపల్ లో 12 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిచినా ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులతో రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారులను అడిగితే సరైన సమాధానం లేదని వార్డు పరిధిలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వార్డు కౌన్సిలర్ భాగస్వామ్యంతో చేపట్టాలని కోరారు. ఉద్దేశపూర్వకంగానే చైర్ పర్సన్ అధికారులు రంజాన్ కిట్ల పంపిణీలో వివక్ష చూపారని అన్నారు. బీఆర్ఎస్ హయంలో వార్డులో 200 మందికి రంజాన్ కిట్లు వస్తే ఇప్పుడు కేవలం 20 మాత్రమే వచ్చాయని ఎద్దేవా చేశారు.ఎన్నికల




అప్పుడే రాజకీయాలు పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తాం అంటున్న నాయకులు వివక్ష చూపడం సబబు కాదని మరోసారి ఇలాంటివి జరిగితే మున్సిపల్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలతో ఎన్నకోబడిన మాకు వార్డు పరిధిలో ప్రాధాన్యతని ఇవ్వకపోవడం సమంజసం కాదని మరోసారి ఇలా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ ?స్లాబ్ పనులను ప్రారంభించిన సర్పంచ్

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 14(ప్రజాదర్బార్)**? మండల పరిధిలోని గుజ్జవానికుంట తండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. శనివారం భవనం పైకప్పు (స్లాబ్) నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గుగులోతు దూప్ సింగ్ నాయక ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పనులను పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండా వాసులకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పంచాయతీ భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేల్పు పల్లి సర్పంచ్ గుండా సిద్ధులు పంచాయతీ కార్యదర్శి రాంచందర్ వార్డు సభ్యులు గుగులోతు ఆలియా నాయక్,



మాజీ వార్డు సభ్యులు దిరావత్ లింగా నాయక్, గ్రామస్తులు గుగులోతురవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ భవనం స్లాబ్ దశకు చేరుకోవడం పట్ల తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

## -వదంతులు నమ్మొద్దు.. భయాందోళనలు అవసరం లేదు
## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 14**:జిల్లాలో గృహ అవసరాలకు ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని,వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని,తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని శనివారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.జిల్లాలో గృహ వినియోగానికి అవసరమైన ఎల్పీజీ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని,గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలిండర్ల పంపిణీ నిరంతరంగా జరుగుతోందని తెలిపారు.ఎక్కడైనా సిలిండర్ల కొరత ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో అవసరమైనంత గ్యాస్ నిల్వలు అందుబాటులో



ఉన్నాయని,ప్రజలు అనవసరంగా ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసుకోవడం చేయవద్దని కోరారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా....నగేష్ పటేల్ గంధపు

**కోటగిరి మార్చి 14 (ప్రజాదర్బార్)**ఏఐసీసీ ఆలిండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నగేష్ పటేల్ గంధపు ను నియమించడం పట్ల ప్రజలు హర్షం చేశారు. గత 20 సంవత్సరాలు నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి అందించిన యువ నాయకుడు గంధపు నగేష్ పటేల్ కు ఈ పదవి ఇవ్వడంతో మండల యువకులు, ఉమ్మడి జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నన్ను తెలంగాణ రాష్ట్రానికి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నియమించిన సుక్పాల్ సింగ్ ఖైరా , అఖిలేష్ శుక్ల, జై వర్మ , అబ్దుల్ సామి ఆథర్ కి , నా కష్టాన్ని గుర్తించి ఏఐసీసీ కి సంబందించిన అల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నన్ను నమ్మి పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర పెద్దలకు, పార్టీ హై కమాండ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



# తూంకుంటలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ




**శామీర్ పేట,మార్చి14(ప్రజాదర్బార్)**: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంటలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రభుత్వం తరఫున ముస్లిం సోదర సోదరీమణులకు 'రంజాన్ తోఫా' దుస్తుల కిట్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక మజీద్ వద్ద మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజనాల శ్రీధర్ రెడ్డి హాజరై కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో ఈ నెలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమజాద్ ఖాన్, అప్సర్ బేగ్, షేక్ నవాబ్, తహేర్, అన్వర్ బేగ్, మున్వర్ బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మృతి.. పరీక్షలకు కుమారుడు

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 13**:యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది.తండ్రి మరణాన్ని దిగమింగి ఓ విద్యార్థి పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు.మోత్కూరుకు చెందిన కూరెళ్ళ ఎల్లయ్య నిన్న రాత్రి 10 గంటల సమయంలో గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో కుమారుడు హర్షవర్ధన్ దుఃఖాన్ని దిగమింగుకుని శనివారం ప్రారంభమైన పది పరీక్షలకు హాజరయ్యాడు.గుండాల మండలం వస్తాకొండూరులో ఎల్లయ్య ఉపాధ్యాయుడిగా ఉన్నారు.



# ప్రజలకోసం ప్రజా ప్రభుత్వం! అభివృద్ధి కోసం ప్రగతి ప్రణాళిక.!

- యాచారం మండలం గున్ గల్, మొండిగౌరెల్లి, యాచారం, చౌదర్ పల్లి, చింతుల్ల గ్రామాల్లో "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. - గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం.





**ప్రజాదర్బార్, యాచారం, మార్చి 14:** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం రోజు యాచారం మండలంలో శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. గ్రామాలలో నిర్వహించిన గ్రామసభ లలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలతో మాట్లాడి నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకె పాలనను అందిస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాటానికే రాష్ట్ర ప్రభుత్వం "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం తీసుకుందని అన్నారు. అధికారులు ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని, వారి కష్టాలను వారి గడప దాకా వెళ్లి తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ సంక్షేమ పథకం పేదవారికి చేరాలని, అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలని ఆ బాధ్యత పూర్తిగా అధికారుల పైననే ఉందని ఆయన అన్నారు. అనంతరం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించారు. గృహ జ్యోతి పథకం లో జోరో బిల్లు రావటం లేదని ప్రజలు ఎమ్మెల్యే ని అడగగా అధికారులను సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సంక్షేమ పథకాలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని, వారికీ పథకం వస్తుందో లేదో రాకపోతే దానికి గల కారణం వారికీ అర్థం అయ్యేలా వివరించాలని తెలిపారు. కొంతమంది అధికారులు అలసత్వం వీడాలని అన్నారు. అధికారులపై తనకు కోపం ఉండదని పని చేసే అధికారులను గౌరవిస్తామని, పని చేయనివారి ఊపక్షించేది లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అనిత శరణం, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టణాభివృద్ధి

## - మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 14:**–మరిపెడ పట్టణ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12,10 వ వార్డులలో వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులతో కలసి చైర్ పర్సన్ పర్యటించి, పారిశుద్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలోనే మరిపెడ అభివృద్ధికి చేరువవుతుందని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. వార్డులలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులను కాలనీల వాసులతో కలసి పరిశీలించారు. మరిపెడ లోని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరుపై వార్డెన్ లను అడిగి తెలుసుకొని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. తడి చెత్త, పొడిచెత్త., పరిసరాల పరిశు భ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డులలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి, తొందరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు జాటోతు సురేష్, మెరుగు రాము, ఇస్లావత్ తిరుపతి, గంట్ల గౌతమ్ రెడ్డి, బేబీ రవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు తాజోద్దీన్, షేక్ అజీజ్, అప్సర్, అలవాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి, నరేష్ రెడ్డి, రవికాంత్, బానోత్ చీనా, లచ్చిరామ్, బాల్య, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# 12ఏళ్ల శివాలయ పుష్కర వార్షికోత్సవం

## - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపి డీకే అరుణ



**కొత్తపల్లి, మండల్ మార్చి 14 (ప్రజా దర్బార్)కొత్తపల్లి:**గత 12ఏళ్ల క్రితం దివ్యాంగుడైన దివంగత దార్యానాయక్ బిక్షాటన చేసిశివాలయ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించి గ్రామస్తుల సహకారంతోని ర్మించారు. నిర్మాణం చేపట్టి 12 ఏళ్లు పూర్తి కావడంతో శనివారం గ్రామానికిచెందిన శివ భక్తులు, మరియు గ్రామ సర్పంచ్ చెన్నయ్య, కొత్తపల్లి తాండాసర్పంచ్ జుక్యానాయక్ గ్రామ పెద్దలతో కలిసి స్వామివారికి ఘనంగా పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్‌పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు. శుక్రవారం రోజు రాత్రి అఖండ భజనలు నిర్వహించి శనివారంఉదయం ఆలయ ప్రధాన పుజారులు జంగం సంతోష్ కుమార్ అయ్యవార్లుముందుగా గడప పూజ. గణపతి పూజ. రుద్రాభిశేఖం అనంతరం ఆలయంలోపార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరిపించారు. అనంతరంమహామంగళహారతి, నిర్వహించారు. అనంతరం పుష్కర వార్షికోత్సవానికివచ్చిన బక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో కొత్తపల్లి,

# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ -- 20 ద్విచక్ర వాహనాలు సీజ్



**చివ్వెంల / ప్రజాదర్బార్ :**–మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు చివ్వెంల పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు చివ్వెంల మండలం కుడకుడ గ్రామంలోని మూసి కాలువ వద్ద శనివారం పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా మైనర్లు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ తెలిపారు. వాహనాల తనిఖీలు, జరిమానాలు విధించడం ప్రజల భద్రత కోసం మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. చిన్న వయసులో వాహనాలు నడిపే పిల్లలు అజాగ్రత్తగా వ్యవహరించి తాము ప్రమాదంలో పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులు మరియు వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ కేసుల్లో చిక్కుకునే వారికి భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ కూడా పొందే అవకాశం ఉండదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ--2 ఆర్. కనకరత్నం మరియు స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన సీసీ రోడ్లను వేయాలి

## - సీసీ రోడ్డు వేస్తున్న పనితీరును పరిశీలించిన పంచాయతీరాజ్ డిఈ నర్సింగ్ ఏ ఈ అజయ్ కుమార్



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 14:**–మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ ఆనకట్ట తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డును వేయడం జరిగింది. పంచాయతీ రాజ్ డిఈ మూడ్ నర్సింగ్, ఏఈ అజయ్ కుమార్ దగ్గరుండి సిసి రోడ్డు వేస్తున్న పనితీరును పర్యవేక్షించారు. అనంతరం గ్రామపంచాయతీ బిల్డింగును నిర్మిస్తున్న పనితీరును పరిశీలించి, బిల్డింగ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, వాటర్ ప్యూరిఫైయర్ ప్రతిరోజు చేయాలన్నారు. సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత రోడ్లపై మట్టి పోసి నీరు మంచిగా ప్యూరిఫైయార్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. అప్పుడే రోడ్లు నాణ్యతగా ఉంటాయన్నారు. రోడ్డు నాణ్యత విషయంలో రాజీ పడేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజ్మీరా రవి నాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు కిషన్ నాయక్, గ్రామ నాయకులు అజ్మీరా రెడ్డి, గ్రామ సిబ్బంది ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్





**నల్లగొండ మార్చి 14 (ప్రజాదర్బార్)**నల్లగొండ జిల్లా కేంద్రంలోని సైంట్ ఆల్ఫాన్స్, నల్గొండ మండలం దోమలపల్లి జెడ్ పి హెచ్ ఎస్, మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్ తనిఖీ చేశారు. అన్ని కేంద్రాలలో విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలని, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఇతరులేవరు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఇఓ బిక్షపతి తదితరులున్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి



**కొడిమ్యాల /జగిత్యాల/ మార్చి 14 (ప్రజా దర్బార్ ):**మండలంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను జిల్లా విద్యాధికారి శనివారం సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, ప్రశ్నాపత్రాల భద్రత, విద్యార్థులకు కల్పించిన వసతులను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులతో మాట్లాడి పరీక్ష ఎలా జరిగిందో తెలుసుకున్నారు. ఎలాంటి ఆందోళన లేకుండా ధైర్యంగా మిగిలిన పరీక్షలను రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణపై అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం వంటి అంశాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు.

# పాడి పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి: డాక్టర్ రాకేశ



**పెంచికల్ పేట్,మార్చి14,ప్రజాదర్బార్ :**రైతులు పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి వేయుంచుకోవాలని పెంచికల్ పేట్ పశువైద్యాధికారి డాక్టర్ రాకేశ్ సూచించారు. ఎల్లూరులో సర్పంచ్ చప్పిడి రవీందర్ తో కలిసి ఆయన టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువులకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని డాక్టర్ రాకేశ్ రైతులకు కోరారు. రైతులు పశువైద్యుల సలహాలు పాటిస్తూ పాడి సంపదను కాపాడుకోవాలని సర్పంచ్ చప్పిడి రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివ, శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి..



**చేవెళ్ల, మార్చి 14(ప్రజాదర్బార్ ):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం... శనివారం కేసారం గేటు దాటిన తరువాత జెమినీ కాలనీ సమీపంలో హైదరాబాద్ నుండి వికారాబాద్ వైపు వెళ్తున్న వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (౬+-09౼-0443) ఎదురుగా వెళ్తున్న గ్లామర్ బైక్ (ఞా-31-దీశ-5798)ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వాసంశెట్టి శ్రీను (27), తండ్రి రామకృష్ణ, ముదిమ్యాల్ గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

# మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్



**పెంచికల్ పేట్,మార్చి 14,ప్రజాదర్బార్ :**పెంచికలపేట మండలంలోని కొండపల్లి ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సర్పంచ్ అన్నం రుకుంభాయ్ –గణపతి. వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలకు ఐటిడిఏ వారి నుండి ఆరు మరుగుదొడ్లు మంజూరు అయినాయని వాటి నిర్మాణం కోసం శనివారం రోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సకాలంలో ఈ నిర్మాణాలను పూర్తిచేసి ఉన్నత స్థాయిలో నిర్మించి విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్ మరియు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పెంచికల్ పేట్, మార్చి 14,ప్రజాదర్బార్ :**పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరన్ని ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రామచందర్ ప్రారం భించారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో 158 మంది రోగులు వివిధ రకాల సమస్యలతో వచ్చి వైద్యులను సంప్రదించారు. ఈ శిబిరంలో భాగంగా వైద్యులు గిరీష్, నవ్య, స్రవంతి, దేవేందర్, ప్రవళిక, విశాఖ రోగులను పరీక్షించారు. ఆరోగ్య శిబిరంలో స్త్రీహా వైద్య, పిల్లల, కంటి, ఎముకల, దంత సంబంధిత వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అర్షిన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేశంలోనే అత్యధిక టెక్నాలజీతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ

### - ఈ నెల 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం
### - మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 14 (ప్రజాదర్బార్)** :దేశంలోనే అత్యధిక టెక్నాలజీతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. జిల్లా కలెక్టర్ హైమావతి, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాషా, సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తదితరులు పరిశీలించారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలన అనంతరం మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక టెక్నాలజీతో నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ముఖ్యమంత్రిని సమయం కోరడం జరిగిందని అన్నారు. అదే రోజు 40 కోట్ల రూపాయలతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో గల ఆయిల్ పంప్ ఫ్యాక్టరీలో క్రూడ్ ఆయిల్ మాత్రమే తీయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, అద్భుతమైన భూగర్భ జలాలు, మద్దతు ధర, సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం మూలంగా మన రాష్ట్రంలో వరిని అత్యధిక శాతం పండిస్తున్నారని దాంతో దేశంలోనే అత్యధిక వరి పండే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పండే బియ్యాన్ని కొనమని తెగేసి చెప్పిందని ఈ సమయంలో పంట మార్పిడి చేసుకోవాల్సిన ఆవశ్యకత రైతులకు ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యంగా ఎలాంటి చీడ, పీడ బాధలు, అడవి పందులు, కోతులు, వడగండ్ల వానల బాధలు లేని రైతుకు స్థిరమైన అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని అన్నారు. రైతులు ధైర్యంగా ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంటలు పండించాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా మొదటి సంతకం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి చేశానని అప్పుడు 12000 ఉన్న ధర ఇప్పుడు 21 546 కు చేరిందని అన్నారు. 25 వేల పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వాతావరణం



ఆయిల్ ఫామ్ పంటలు పండడానికి అనుకూలమైనవని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలలో, దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో పంటలు పండించడానికి అనుకూలమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సెంట్రల్ పాయింట్ లో ఉన్న సిద్దిపేట లో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఆయిల్ ఫామ్ రైతులకు అందుబాటులోకీ ఉంటదని తెలిపారు. ఫ్యాక్టరీ ని ప్రారంభించడంతోపాటు 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో రైతు మేళా నిర్వహించి, వ్యవసాయ పనిముట్ల ను ప్రదర్శించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మరియు అనుభవం గల ఆయిల్ ఫామ్ రైతులచే రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడి అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ ఫామ్ కి తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నారు..ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు



పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది..ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు..ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు..ప్రకృతి వైపరీత్యాల దృష్ట రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నానని ఈ ఆయిల్ ఫ్యాక్టరీ కి రూపం తెచ్చిన మంత్రికి ధన్యవాదములని తెలిపారు. జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ సాధారణంగా వరిని పండించడం రైతులకు అలవాటైందని, పంట మార్పిడి చేసుకోక పోతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారని అన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం అనేది ప్రభుత్వ మంచి సంకల్పం అని, లాభదాయకంగా వ్యవసాయం కొనసాగించాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు ముందు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఆయిల్ ఫేడ్ అధికారులు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ గ్రామ ప్రజలకు ఉగాది వనభోజన కార్యక్రమానికి గ్రామ ప్రజలకు ఆహ్వానం

### - ఉగాది వనభోజన కార్యక్రమానికి గ్రామ ప్రజలకు ఆహ్వానం
### - మర్రిగూడ గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ విరమళ్ళ శిరీష, లోకేష్ గౌడ్ దంపతులు



**మర్రిగూడ, మార్చి 14 (ప్రజా దర్బార్):**తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వహించనున్న ఉగాది వనభోజన కార్యక్రమానికి మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష -- లోకేష్ గౌడ్ దంపతులు గ్రామ ప్రజలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పండుగను గ్రామ ప్రజలందరితో కలిసి ఆనందంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. మన సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి ఒడిలో అందరం కలిసి మెలిసి వనభోజనం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, సర్పంచ్ గారు మరియు పురోహితులు నిర్ణయించిన శుభ ముహూర్తంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వసంత ఋతువు ఆరంభంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ కొత్త చిగురుల తోటల్లో అందరం కలిసి విందు ఆరగిస్తూ ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 15, 2026 (ఆదివారం) ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూజారి ఎల్.వి. శర్మ గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిం చబడను న్నాయి. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, పెద్దలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. అలాగే గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.




# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు - ముగ్గురు మృతి..

### - సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....





**మెదక్ ప్రతినిధి, మార్చి 14:( ప్రజా దర్బార్ )** బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన శనివారం సాయంత్రం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులోని 765 డి జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, మృతుల బంధువుల పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి హవేలి ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత్ గౌడ్ 51 అతని కుమారుడు రిషివర్ధన్ గౌడ్ 13 అల్లుడు సాయ గౌడ్ 35 ముగ్గురు కలిసి కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో వారి బంధువుల ఇంటిలో జరిగిన తొట్టెల కార్యక్రమానికి హాజరయ్యారు కార్యక్రమం అనంతరం ఇంటికి తిరిగి వెళుతుండగా రాంపూర్ గ్రామ శివారులోని 765 డి జాతీయ రహదారిపై మెదక్ నుండి సంగారెడ్డి వెళుతున్న సంగారెడ్డి డిపో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు





మృతుడుఅమృత్ గౌడ్ భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ అహ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని మృతదేహాలను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘంలో స్థలాన్ని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్టీసీ మెదక్ డిపో మేనేజర్ సురేఖ, మెదక్ రూరల్ సీఐ జార్జ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు.




# చలో హైదరాబాద్ జయప్రదం

### - చేయండిఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య
### - లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుతూ సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం

**నూతనకల్ మార్చ్ 14 ప్రజా దర్బార్**ఈనెల 16న జిల్లా కలెక్టర్ మరియు 23న లేబర్ కమిషనర్ కార్యాలయం నందు చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని అంతే విధంగా మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 29 చట్టాలుగా నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మిక హక్కులను హరించే మోసపూరిత విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుచు జరగబోవు ధర్నాను కార్మికులంతా విజయవంతం చేయాలని చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద ధర్నాకు సంబంధించిన గోడ పత్రికలను ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎల్ రమేష్ ప్రధాన కార్యదర్శి భక్తుల హరికృష్ణ చంద్రయ్య గంట సైదులు పూస ఉప్పలయ్య డి నాగరాజు జటంగి శేఖర్ కృష్ణ మల్లయ్య పరమేష్ మహేష్ సైదమ్మ పోలేపాక రమేష్ రాము తదితరులు పాల్గొన్నారు




# మలబార్ చైర్మన్ అహమ్మద్ కు 'బిజినెస్ భూషణ్' అవార్డు

**హైదరాబాద్, మార్చి 14 (ప్రజా దర్బార్)** : 2026 సంవత్సరానికి గానూ ప్రతిష్టాత్మక 'బిజినెస్ భూషణ్' అవార్డును మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ చేతుల మీదుగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ అందుకున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఎం.పి.అహమ్మద్ ప్రపంచ ఆభరణాల రిటైల్ రంగ రూపును, సమాజాన్ని విస్తృతంగా మార్చడంలో తన దూరదృష్టి గల నాయకత్వం, పోషించిన కీలక తోడ్పాటుకు గుర్తింపుగా 'లోక్‌మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2026'లో ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ భూషణ్' అవార్డుతో సత్కరించబడ్డారని తెలిపారు. లోక్‌మత్ మీడియా గ్రూప్ ద్వారా ప్రతిష్టాత్మకమైన గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, లోక్‌మత్ చైర్మన్ విజయ్ దర్దాతో పాటు మంత్రులు, అధికారులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైనట్లు చెప్పారు. ఎం.పి.అహమ్మద్ మాట్లాడుతూ ఈ గుర్తింపు మొత్తం మలబార్ కుటుంబ సమిష్టి అంకితభావాన్ని, ఏళ్ల తరబడి తమ కస్టమర్లు తమపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.




# ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు......

**కౌడిపల్లి, మార్చి 14:( ప్రజా దర్బార్ )**ఘనంగా నీలం మధు ముదిరాజ్జన్మదినవేడుకలుకౌడిపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం అలాగే యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి లో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా ముదిరాజ్ మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య గ్రామ అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ నీలం మధు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమం చేస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య, ఎన్ఎంఆర్ నీలం మధు యువసేన మండల అధ్యక్షులు పాము శేఖర్, సదాశివపల్లి సర్పంచ్ వీరయ్య, ముదిరాజ్ సంఘం కౌడిపల్లి గ్రామ అధ్యక్షులు మల్లేశం, నాయకులు హనుమనుల రాములు, పాండు, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దొంతుల రాజు మన్నే నర్సింలు. దొంతుల పోచయ్య కౌడిపల్లి వార్డు సభ్యులు గౌడి చెర్ల ప్రశాంత్ . వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘం సభ్యులు హాజరయ్యారు.




# కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే అభివృద్ధి

### - ఎం పీ డీకే అరుణ

**కొత్తపల్లి: మండల్ మార్చి 14 (ప్రజా దర్బార్)కొత్తపల్లి:** మండలం బూనీడు గ్రామంలో అరబిందో హెల్త్ కేర్ లిమిటెడ్ సహకారంతో త్రాగునీటి శుద్ధి కేంద్రం ప్లాట్ ను శనివారం మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ, ప్రజలు కాలుషిత నీరు త్రాగి ప్రజలు, అనారోగ్యానికి గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో త్రాగునీటి శుద్ధ కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం అరబిందో హెల్త్ కేర్ వారి సహకారంతో ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది, కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారానే అభివృద్ధి పనులు జరుగుతాయి అంగన్వాడి భవనాలు గ్రామపంచాయతీ భవనాలు సిసి రోడ్లు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని అవకాశం కల్పించింది కేంద్రం ఈ కార్యక్రమంలో ఎంపీడీకే అరుణ భవాని శంకర్ బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పరిశుభ్రత పచ్చదనం

=గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ మెరుగుపరచడం,
=దోమల నివారణ కోసం ఫాగింగ్, గ్రామాల్లో ఉన్న నర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు





**మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ మార్చ్ 14:**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఌ గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా శుక్రవారం 9 వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ మెరుగుపరచడం, దోమల నివారణ కోసం ఫాగింగ్, గ్రామాల్లో ఉన్న నర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 16 మండలాల్లో 423 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో మొత్తం 423 నర్సరీలు ఉన్నాయి. అందులో 354 నర్సరీలలో నిర్వహణ పనులను గుర్తించి చేపట్టారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించిన సర్వేలో మొత్తం 9,082 వీధి కుక్కలను గుర్తించగా, వాటిలో 26 కుక్కలకు స్టెరిలైజేషన్ టీకాలు ఇచ్చారు.అడ్డకల్ మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉండగా, 17 నర్సరీలు ఉన్నాయి. వీటిలో 4 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు మరియు 37 నర్సరీలు ఉన్నాయి. కార్యక్రమం సందర్భంగా 7 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామపంచాయతీల్లో 990 వీధి కుక్కలను గుర్తించారు. భూత్పూర్ మండలంలో 19 గ్రామపంచాయతీలలో , 19 నర్సరీలు ఉండగా వాటిలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 591 వీధి కుక్కలను గుర్తించారు. సి.సి.కుంట మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో 18 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించి చేపట్టారు. గ్రామాల్లో 460 వీధి కుక్కలను గుర్తించారు. దేవరకద్ర మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 18 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 468 వీధి కుక్కలను గుర్తించారు. కార్యక్రమం భాగంగా గుడిబండ గ్రామపంచాయతీలో నర్సరీ పనులు మరియు నీరుపారుదల కార్యక్రమాలు నిర్వహించారు.గండీడ్ మండలంలో 27 గ్రామపంచాయతీలలో 27 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 680 వీధి కుక్కలను గుర్తించారు. హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 35 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 552 వీధి కుక్కలను గుర్తించారు. అందులో 21 కుక్కలకు టీకాలు ఇచ్చి స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించలేదు. జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 45 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 1,998 వీధి కుక్కలను గుర్తించారు. కోయిల్‌కొండ మండలంలో 44 గ్రామపంచాయతీలకు గాను 44 నర్సరీలు ఉండగా, వాటిలో 30 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 389 వీధి కుక్కలను గుర్తించారు. కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలలో 12 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 160 వీధి కుక్కలను గుర్తించారు. మహబూబ్‌నగర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో





24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 550 వీధి కుక్కలను గుర్తించారు. మిడ్జిల్ మండలంలో 24 గ్రామపంచాయతీలు 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 497 వీధి కుక్కలను గుర్తించారు. మొహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామపంచాయతీలలో 22 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 320 వీధి కుక్కలను గుర్తించారు. మూసాపేట్ మండలంలో 15 గ్రామపంచాయతీలలో 15 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 68 వీధి కుక్కలను గుర్తించారు. నవాబ్‌పేట్ మండలంలో 42 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 42 నర్సరీలు ఉన్నాయి. అన్ని నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు. రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:



**ఎస్ఐ శేఖర్అడవిదేవులపల్లి మార్చి 14 ప్రజాదర్బార్:**మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శేఖర్ అన్నారు .అడవిదేవులపల్లి మండలలోగత కొన్ని రోజులుగా గుర్తుతెలియని దొంగ తన మోటార్ సైకిల్ మీద గ్రామాలలో తిరుగుతూ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళల దగ్గరకు మధ్యానం సమయంలో వెళ్ళి పెళ్లి కార్డు ఇవ్వడానికి వచ్చాను,లేదా మంచి నీళ్ళు కావాలని అడుగుతూ మెడలోని బంగారని,గుంజుకొని పోవడం జరుగుతుందన్నారు.వ్యవసాయ పనులకు వెళ్ళే ముందు ఇంట్లో ఉండే ముసలి వారి దగ్గర బంగారం లేకుండా జాగ్రత్త పడాలన్నారు.మీ ఇంట్లో బంగారం, డబ్బు ఉంచుకోకుండా బ్యాంకులో భద్రపరుచుకోవాలని అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్, దామరచర్ల,మాడుగులపల్లి మండలం పెద్ద దేవులపల్లిలో ఈ విధమైన సంఘటన జరిగింది. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## కామారెడ్డి జిల్లా లో మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### - విద్యా శాఖ అధికారి రాజు



**కామారెడ్డి, 14 మార్చి, ( ప్రజాదర్బార్ ప్రతినిధి )** :పదవ తరగతి పరీక్షలు కోడేటి రోజు ప్రశాంతంగా జరిగాయని విద్య శాఖ జిల్లా అధికారి రాజు తెలిపారు. శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని విద్యా శాఖ అధికారి తెలిపారు.కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి (రాజ) పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించ బడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని . 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, పరీక్షలు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించ బడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

## నేత్రపర్వంగా ఆలయ పంచమ వార్షికోత్సవంలి

### - భారీగా తరలివచ్చిన భక్తులు

### - ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం...

**కౌడిపల్లి, మార్చి 14:( ప్రజా దర్బార్ )** మండలం పరిధిలోని పాంపల్లి గ్రామంలో శ్రీ శివ పంచాయతన నవగ్రహ సహిత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాల పంచమ ఆలయ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా సాగింది. గ్రామ పురోహితులు, వేద పండితులు మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఫణింద్ర శర్మ రవీంద్ర శర్మ, విక్రమ్ శాస్త్రి, లక్ష్మీకాంత్ శర్మ బృందం నేతృత్వంలో ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో అభిషేకం పంచామృత అభిషేకం, చందన అలంకరణ నిర్వహించారు. అలాగే గణపతి హోమం వాస్తు హోమం నవగ్రహ హోమం పురుష సూక్త ఆవనం శ్రీ సూక్త అవనం రుద్ర నమక చమక అవనం హోమం నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ,బలి ప్రధానం, మహా పూర్ణాహుతి , మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ , అనంతరం ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల కాడి యశోద బాలకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచమ వార్షికోత్సవాన్ని సందర్భంగా ఆలయానికి రంగులు వేయించిన దాత ఉమామహేశ్వరి



రమేష్ దంపతులు హైదరాబాద్ వేద పండితుల చేత ఆశీర్వచనం అందించి సర్పంచి యశోదా బాలకృష్ణ ఘనంగా సత్కరించారు అనంతరం అన్నదాత సర్పంచ్ యశోద బాలకృష్ణను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదె సత్యనారాయణ వార్డు సభ్యులు నాయిని కృష్ణ గౌడ్, పామ్ శోభ మల్లేశం ,పాము సత్యనారాయణ ,గాదే రాకేష్, గాదే నాగరాణి వెంకటయ్య, పాంపల్లి గ్రామ పెద్దలు యువకులు, మహిళలు వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలు, ప్రముఖులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## అమరవాది తప్పుకో...మర్యాద కాపాడుకో

### - ఆర్యవైశ్య సంగం మహాసభ రాష్ట్ర నాయకులు సోమ నరసయ్య

### - ఓటు కలిగి ఉన్న ఆర్యవైశ్య సోదరులారా.. మార్పు అనివార్యం

తుంగతుర్తి (విజయ క్రాంతి)గత 12 సంవత్సరాలుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఉన్న అమరవాది లక్ష్మీనారాయణ చేసిన ఒక్క పని ఏమిటో మీరే చెప్పండి.12 సంవత్సరాలు అడిగే వారు ఎవరు లేనట్టు అందిన కాడికి దోచుకుని మళ్లీ అధ్యక్షునిగా నేనే ఉంటా అని ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావు.ఈ నెల17వ తారీకు లోపు స్వతహాగా తప్పుకో.. లేనిచో చిత్తుచిత్తుగా ఓడించక తప్పదు అని ఆర్యవైశ్య మహాసభ సంఘం రాష్ట్ర నాయకులు సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవిని అడ్డం



పెట్టుకొని నీవు సాధించిన ఇక నీ ఆటలు చెల్లవు. మర్యాదగా తప్పుకో.. నీ విలువను కాపాడుకో.. ఎన్నికలు పెట్టాలంటూ మిడిదొడ్డి శ్యాంసుందర్ చెపితే వక్ర బుద్ధితో కోర్టు వద్దకు వెళ్లావు. దీనికి తోడు సందెట్లో సడే మియా అంటూ ఇరుక్కుల రామకృష్ణ నీకు వత్తాసు పలకటం సిగ్గుచేటు అని విమర్శించారు. . అమరవాది ఆర్యవైశ్యులకు చేసిన ఒక్క మంచి పని ఏమిటో తెలుపు.. ఏ ఒక్క పేద ఆర్యవైశ్యుడు కన్నా సహాయం చేశాడా.. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయానికి వెళితే కనీసం మర్యాద ఇవ్వలేని నీవు, నైతికంగా పోటీ చేసే హక్కు లేదు. పేద ఆర్యవైశ్యులకు న్యాయం జరగాలంటే శ్యాంసుందర్నే గెలిపించుకుందాం. అందరివాడు సేవా తత్పరుడు శ్యామ్ గెలిపించుకొని ఆర్యవైశ్య మహాసభ ను రావణాసుర చర నుండి విడిపించుకుందాము.మీ ఒక్క ఓటుతో అమరవాదిని పాతాళంలోకి తొక్కుదాం. శ్యామసుందర్ ను గెలిపించుకొని బంగారు బాట వేసుకుందాంఒక్కసారి మీరే ఆలోచించండి.ధర్మాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అని ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు హితవు పలికారు.

## చిలుకూరులో సైదమ్మ చిత్ర పటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..

**మార్చి 14 : (ప్రజా దర్బార్)** బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చిలుకూరులో సైదమ్మ చిత్ర పటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్చిలుకూరు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చవ్వ మల్లయ్య అనారోగ్యంకు గురై చికిత్స పొందుతున్న అతన్ని ఇంటి వద్ద పరామర్శించారు. గ్రామాల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు సహాయం చేస్తామని అన్నారు. అనంతరం చిలుకూరులో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు తల్లి సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంభంను పరామర్శించారు. అలాగే మండల పరిధిలోని రామ్చంద్రానగర్ గ్రామంకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బుడిగెం సత్యం తల్లి భద్రమ్మ మృతి చెందిడంతో మృతదేహం వద్ద నివాళ్లు



అర్పించి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి జానకీరామాచారి, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ అలసకాని జనార్ధన్, మాజీ గ్రంథాలయం చైర్మన్ అంబాల వెంకటి, మైనార్టీ నాయకులు షేక్ పాషా, నాయకులు అమరగాని లింగరాజు, మాదారపు శ్రీను, మేకపోతుల శ్రీను, చిలువేరు నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల కేంద్రంలో పదత తరగతి పరీక్షలు ప్రారంభం....

**మార్చి 14 : (ప్రజా దర్బార్)** చిలుకూరు లో పదవ తరగతి పరీక్షలకు హాల్ టికెట్లు చెక్ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తున్న అధికారులు చిలుకూరు పదవ తరగతి పరీక్షలు శనివారం మొదటి రోజు తెలుగు పేపర్ ప్రశాంతగా జరిగింది. చిలుకూరు మండలంలో చిలుకూరు జెడ్పీ పాఠశాల, గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షా కేంద్రం సీఎస్లు రాజు, గోవిందయ్య, డీవోలు శశిరెడ్డి, లింగయ్యలు పరీక్షా కేంద్రంలో విద్యార్థుల హాల్ టికెట్లును పరిశీలించి విద్యార్థులను "పరీక్షా కేంద్రంలోని అనుమతి ఇచ్చారు. చిలుకూరు జెడ్పీ పాఠశాలలో 189 మందికి 189 మంది విద్యార్థులు, గ్లోబస్ పాఠశాలలో 168 మంది విద్యార్థులు 168 మంది విద్యార్థులు పరీక్ష హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏలాంటి



అవాంఛనీయ ఘటనలు జరిగకుండా ఎస్ఐ హనుమాన్ నాయక్ బందోభస్తు ఏర్పాటు చేశారు.

## ఆసరా గోడ పత్రికల విడుదల

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజా దా ర్బర్ )**:ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసి యేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగా హన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు మరియు అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో




జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు జీహెచ్ఎంసీ ప్రత్యేక డ్రైవ్

### - అత్తాపూర్ సర్కిల్‌లో ప్రారంభం

### - పర్యవేక్షించి పలు సూచనలు చేసిన

### - జోనల్ కమిషనర్ మంద మకరందు

**రాజేంద్రనగర్, మార్చి14 (ప్రజాదర్బార్)**తమ వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎక్కడి పడితే అక్కడ బహిరంగ ప్రదేశాల్లో పారవేయొద్దని జోనల్ కమిషన్ మంద మకరందు అన్నారు.జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్--20లో శనివారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ--వేస్ట్) సేకరణ కార్యక్రమం నిర్వహించారు.జనప్రియ, రాజపుష్ప అపార్ట్‌మెంట్‌లతో పాటు హైదర్‌గూడ ప్రాంతంలోని ఆరు వార్డుల్లో ఈ డ్రైవ్ నిర్వహించారు.కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ తో కలసి పరిశీలించారు.ప్రజలు అందజేసిన పాత ఎలక్ట్రానిక్




వస్తువులను స్వీకరించి,వారి మొబైల్ నంబర్,ఈమెయిల్ నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా రివార్డ్ పాయింట్లు, సర్టిఫికెట్లు పంపించారు.ఈ--వేస్ట్‌పై అవగాహన కల్పించేందుకు ఆదివారం హుడా కాలనీ, అత్తాపూర్‌లో ర్యాలీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## కామారెడ్డి జిల్లా లో మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### - విద్యా శాఖ అధికారి రాజు

**కామారెడ్డి, 14 మార్చి, ( ప్రజాదర్బార్ ప్రతినిధి )** :పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని విద్య శాఖ జిల్లా అధికారి రాజు తెలిపారు. శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని విద్యా శాఖ అధికారి తెలిపారు.కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి (రాజ) పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించ బడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని . 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, పరీక్షలు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించ బడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# ఈనెల 16 నుండి శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక వార్షికోత్సవం



**మార్చి 14 ప్రజా దర్బార్** వెల్దుర్తివెల్దుర్తి మండలపరిధిలోని బస్వాపూర్ గ్రామసమీపంలోతెలంగాణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ49వ వార్షికోత్సవం ఈనెల 16 నుండి18వరకు జరిపేందుకు అన్ని ఎర్పాట్లు చేసినట్లుఆలయ కమిటీ సభ్యులు తెలిపారు వందలాది ఎళ్లచరిత్రగలఈఆలయ గర్భగుడిలో సహజ సిద్ధమైన పుట్టు లింగం ఆవిర్భవించగాకాశీలో ఉన్న పుట్టులింగంలా ఎడాదిలో కనువెంట్రుక పొరమేరలా పెరగడం ఆలయ ప్రత్యేకత .ఋషులుమునులుతపస్సు చేసిన ప్రాంతం కావడంతో ఆలయంలో కొలువైన మల్లికార్జున స్వామి నీ వేడుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం కావడంతో ఆలయం దినదిన అభివృద్ధి చెందుతుంది దీంతో ఉత్సవాలను నిర్వహణకు భక్తులు భారీ ఏర్పాటు చేస్తున్నారు.ఉత్సవాల నిర్వాహణకు శ్రీ నిత్య పౌల్ట్రీ సంస్థ చైర్మన్ లక్కి రెడ్డి గారి అంజిరెడ్డి మూడు రోజుల అన్నదానం ఏర్పాటుకు లక్ష ఇరవై వేలు విరాళం ఇచ్చారని ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు రాములు అశోక్ గౌడ్ లుతెలిపారు.గ్రామ సర్పంచ్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మైనుద్దీన్ సతీమణి నజువా సుల్తానా ఉత్సవాల్లో వీధి దీపాల ఏర్పాటుకు రూ లక్ష రూపాయలు తన వంతు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు.దాతల సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.పీఠాధిపతి మాధవానంద స్వామి ఆశీస్సులతో 16 స్వామివారి ఊరేగింపు గణపతి పూజ కలశ స్థాపన పుణ్యవచనం17న ప్రధాన దేవతలకు ప్రత్యేక పూజలు అభిషేకములు స్వామివారి కల్యాణోత్సవం18న రథోత్సవం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు ఆలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. దాతల సహకారంతో అభివృద్ధి చెందుతున్న ఆలయాన్ని ప్రభుత్వం దేవాదాయ శాఖలోకి తీసుకుంటే మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు తెలిపారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూత వేటు దూరంలో వైన్ షాపులు

- గత కొన్ని రోజులుగా వస్తున్న పత్రికా కథనాలపై స్పందించని ఎక్సైజ్ అధికారులు
- బెల్ట్ దుకాణాల హడావిడి... - ప్రజల రాకపోకల మార్గంలో బెల్ట్ షాపులు
-- పట్టించుకోని అధికారులు - బెల్ట్ షాపులపై చర్యలు ఎప్పుడు? ఎక్సైజ్ సీఐపై ప్రశ్నలు
- మహిళల మొర వినిపించదా? వైన్ షాపులపై చర్యలు ఎక్కడ?
- భయంతో వెనుకడుగు వేస్తున్న ప్రజలు

**పాలేరు మార్చి 14 ప్రజాదర్బార్** న్యూస్ కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోనే వైన్ షాపులు మరియు బెల్ట్ దుకాణాలు నిర్భయంగా కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంపు కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో రోజంతా మద్యం విక్రయాలు జరుగుతుండటంతో అక్కడికి వెళ్లాలంటే మహిళలు, వృద్ధులు భయపడుతున్న పరిస్థితి నెలకొంది.ప్రత్యేకంగా సాయంత్రం సమయాల్లో మద్యం సేవించిన వ్యక్తులు అక్కడ గుంపులుగా చేరి గొడవలు, హడావిడి చేయడంతో ప్రజలు ఆ దారిలో వెళ్లడానికి వెనుకాడుతున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలోనే ఈ పరిస్థితి నెలకొనడం ఆశ్చర్యకరమని స్థానికులు అంటున్నారు.బెల్ట్ దుకాణాలు బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పత్రికల్లో పలుమార్లు వార్తలు వచ్చినా అధికారులు స్పందించకపోవడం



గమనార్హమని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్పందించి మండలంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని, గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉచ్చుతో చిరుతపులి హాతం





**దండేపల్లి, మార్చి 14(ప్రజా దర్బార్) :** జన్నారం అటవీ డివిజన్ పరిధిలోనిహా తాళ్ల పేట రేంజ్ పరిధిలోని ఊట్ల అటవీ ప్రాంతంలో మోటర్ వాహనాల క్లచ్ వైర్ అమర్చి చిరుతపులి ని హతమార్చిన ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసినట్లు జన్నారం పారెస్ట్ డివిజనల్ అధికారి రాంమోహన్ తెలిపారు.ముగ్గురు నిందితుల వద్ద నుండి (13) చిరుతపులి గోర్లు, ఇతర వన్యప్రాణి సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.దండేపల్లి మండలానికి చెందిన కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు వన్యప్రాణి వస్తువుల వ్యాపారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని సమాచారం అందడంతో, తమ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిందితులను పట్టుకున్నారని వివరించారు. ఊట్ల గ్రామానికి చెందిన మొడ్డే వెంకటేష్, మొడ్డే శ్రీనివాస్, పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన వనపర్తి శ్రీకాంత్‌గా గుర్తించి వారిని అదుపులో తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులు చిరుత గోర్లను తొలగించి మృతదేహాన్ని కాల్చివేసినట్లు దర్యాప్తులోహొతేలిందని, చిరుతను వేటాడిన, కాల్చిన ప్రదేశాల నుండిహొనేరానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించడం జరిగిందని, స్థానిక పశు వైద్యాధికారి పంచనామ నిర్వహించినట్లు వివరించారు .హొనిందితులను న్యాయస్థానంలో హాజరుపరచనున్నాట్లు తెలిపారు.ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం







**రాజేంద్రనగర్,మార్చి 14 (ప్రజాదర్బార్)సర్కిల్--19** జీహెచ్ఎంసీ పరిధిలో శనివారం ఈ--వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ మంద మకరందు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత మొబైల్ ఫోన్లు,చార్జర్లు, కంప్యూటర్ విడిభాగాలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరణ కేంద్రాలకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్,డీపీఓ,రిసోర్స్ పర్సన్స్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఈదమ్మ బోనాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి

**ఆమనగల్ ప్రతినిధి మార్చి 14ప్రజా దర్బార్.**ఆమనగల్ మండలంలోని ఆకుతోట పెల్లి గ్రామంలో దేవత కళ్యాణోత్సవం బోనాలు మరియు అమ్మవారి ఒగ్గు కథ కార్యక్రమాలు చేయడం జరిగినది కార్యక్రమాల అనంతరం గ్రామ పెద్దలు సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో అన్నదానం లో గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు శ్రీనివాసులు గ్రామ ప్రముఖులు బిజెపి నాయకులు సింగం శీను వల్లబ్దాస్ వీరేష్ గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు



# సఫాయి కార్మికుల సమస్యలు ప్రజా ప్రభుత్వానికి పట్టవా....?

- మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి - ఎన్నికల హామీలను మరిచిన ప్రజా ప్రభుత్వం
- కారోబార్, బిల్ కలెక్టర్ కు ప్రత్యేక హోదా కల్పించాలి - ప్రతి నెల గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి - సిఐటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య



**నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి14**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికై మార్చి 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా సరియైన సమయానికి వేతనాలు రాకపోవడంతో కార్మికులు పస్తులుండి అప్పులు చేయడంతో దుర్భరమైన జీవితాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పని ఒత్తిడి పెరిగి అనేక మంది కార్మికులు చనిపోయిన పరిస్థితి ఉందని, గత నాలుగు నెలలుగా ప్రజా ప్రభుత్వం కార్మికులకు వేతనాలు అందించకపోవడంపై మార్చి రెండవ తేదీన సర్పంచులే వేతనాలు చెల్లిస్తారని పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేశారని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితి వల్ల గతంలో అనేక ఇబ్బందులు ఎదురై రాష్ట్ర ప్రభుత్వం మీద అనేక పోరాటాలు చేశామని, ఫలితంగా టీఎస్పీ బిపాస్ ద్వారా వేతనాలు చెల్లించారని తెలిపారు. సిబ్బందికి వేతనాలు అందరిని పరిస్థితిలో స్వయంగా ముఖ్యమంత్రి 2025 జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన మాట ఇప్పటికీ అమలు కాకపోవడం దారుణమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ మేనిఫెస్టోలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ఇంకా ఉన్న కుట్ర ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని కొనసాగించడం, ఈ ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల దుర్భరంగా వ్యవహరిస్తున్నది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, గతంలో ఉన్నటువంటి వివిధ కేటగిరీలను అమలు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని అన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండో పిఆర్సి పరిధిలోకి కార్మికులను తీసుకొచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తు అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, దహన సంస్కార ఖర్చులను నిమిత్తం ఉన్నటువంటి పది వేల రూపాయలను 30 వేలకు పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పై డిమాండ్స్ అమలుకై మార్చి 17న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పంచాయతీ కార్మిక వర్గం అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు,మదార్, రాజవ్వతు రాజు, కనకం కృష్ణ, గుజ్జునూరి రాజు, ఈదునూరి వెంకటేష్, మహేష్, కే బాబు, ఎస్ బాబు, మోత వెంకన్న, నగేష్, జంజాల సబిత, రామ నర్సమ్మ, కురెల్లి బుజ్జమ్మ, స్వరూప, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పోస్టర్లు అంటించరాదు

**మునుగోడు మార్చి 14(ప్రజా దర్బార్ )** మునుగోడు చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి పోస్టర్ లు, గానీ,మరణించిన వారి ప్లెక్సీలు గానీ, మరియు ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్లెక్సీలు పెట్టకూడదని అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు ఆధ్వర్యములో శనివారం రోజు గమనిక బోర్డు కు సంబంధించిన ప్లెక్సీ ఏర్పాటు చేశారు..ప్రతి ఒక్కరు కోట్లమందికి వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు..అంబేద్కర్ గారిని గౌరవిస్తూ వివిధ పార్టీల,యువజన సంఘాల,మరియు ప్రజలు ఎవరు కూడా ప్లెక్సీలు పెట్టకూడదని కోరారు..నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..




# నేడే 'మల్లన్న జాతర తొమ్మిదవ(చివరి)ఆదివారం

- మహాఘట్టం అగ్నిగుండాల ప్రవేశంతో ముగియనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కొమురవెల్లి మార్చి 14 (ప్రజాదర్బార్) :** కోరిన కోర్కెలు తీర్చే కొమురవెల్లి మల్లన్న స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు తొమ్మిదవ వారం ఇదే చివరి ఆదివారం.రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మల్లన్న ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. మూడు నెలల పాటు కొనసాగే స్వామి వారి సంస్కృతిక జానపదల జాతర ఉత్సవాలు కళ్యాణ మహోత్సవంతో మొదలై చివరి ఆదివారం ఉగాది వరకు సుదీర్ఘంగా సాగడం విశేషం.ఈ సంవత్సరం జాతర బ్రహ్మోత్సవాల్లో మొత్తం 9 ఆదివారాలు అర్చకులు నిర్ణయించారు. స్వస్తిశ్రీ ప్లవ నామ సంవత్సరం పాల్గుణ ఏకాదశి ఆదివారం రాత్రి 7 గంటలకు వీరభద్ర ప్రస్తాయం, భద్రకాళి పూజ, రాత్రి 11 గంటలకు అగ్నిగుండాల ప్రజ్వలన కార్యక్రమాలు తోటబావి వద్ద స్వామి వారి కల్యాణ వేదిక ప్రాంగణంలో ష.బ్ర 108 గురువు శ్రీ శివ శంకర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో నిర్వహించ నున్నారు.16న తెల్లవారుజామున 4 గంటలకు గురుపూజ, బలిహరణం, అగ్నిగుండాల ప్రవేశం, విజయోత్సవం, ఉదయం 11 గంటలకు మల్లన్న స్వామి,అమ్మవార్లకు ఏకాదశ రుద్రాభిషేకం, మహామంగళహారతి, మంత్రపుష్పం, జంగమార్చాన, ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ చేయనున్నారు. అగ్నిగుండం తయారు చేసేందుకు మోదుగ,సంద్ర,రాగి, మేడి,గంధం మొత్తం ఐదు రకాల కర్రలను ఒక్కచోట పేర్చి ప్రత్యేక పూజలు చేసి, వాటిని అంటించి అగ్నిగుండంగా తయారు చేస్తారు. అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను అగ్నిగుండం వద్దకు తీసుకొచ్చి దాటుతారు. అనంతరం భక్తులు అగ్నిగుండం దాటి మల్లన్న స్వామి వారిని దర్శనం చేసుకుంటారు.చివరి ఆదివారం నిర్వహించే అగ్నిగుండాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో ఆలయ వర్గాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రతిష్ట బందోబస్తు చేపట్టనున్నారు. మహాఘట్టం అగ్నిగుండం వేడుకను భక్తులు కనులారా వీక్షించేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేశారు.



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి, మార్చి 14:** ప్రజాదర్బార్చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన కొప్పుల రాములు గౌడ్ తల్లి కొప్పుల యాదమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గడ్డం శేఖర్ గౌడ్, ముద్దం జోగయ్య గౌడ్, మొగుతాల శంకర్ గౌడ్, ఉ కొండ గిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Sunday, March,15, 2026

# తెలంగాణ ప్రభుత్వ- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక





**కోయిలకొండ ప్రజా దర్బార్ మార్చ్ 14** 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగామహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కోయిల్‌కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమాయపల్లి గ్రామంలో "ప్రజా భద్రత -- పోలీసు బాధ్యత" కార్యక్రమం నిర్వహించబడిందిఈ కార్యక్రమంలో కోయిల్‌కొండ ఎస్ఐ తిరుపాజీ సురక్ష పోలీసు కళాబృందం, షీటీమ్,ఇవాఖ టీమ్ సభ్యులు పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు వివిధ సామాజిక సమస్యలు, నేరాల వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.పోలీసుల ఉనికి మీ భద్రత కోసమే. చట్టబద్ధంగా జీవించే వారు ఎలాంటి భయం పడాల్సిన అవసరం లేదు.మహిళల పట్ల గౌరవం తప్పనిసరి. వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు.ముఖ్యంగా బాలికలు, మహిళలు, విద్యార్థినులు పై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షీటీమ్ కొండంత అండగా ఉంటుందని, అవసరమైన సమాచారం కోసం 8712659365 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.బాధిత మహిళలు, బాలికలకు భరోసా సెంటర్ మరియు సఖీ సెంటర్ ద్వారా మానసిక స్థైర్యం కల్పిస్తూ సహాయం అందిస్తున్నామని తెలిపారు.అలాగే ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ"సైబర్ మోసాలకు లొంగకండి ఆశలకు బలి కాకండి అని హెచ్చరించారు.ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 ను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు" అని తెలిపారుయువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పెద్దలు వారికి ఆదర్శంగా ఉండాలని, ప్రజల సహకారంతో మహబూబ్‌నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపిఎస్ గారి సంకల్పాన్ని వివరించారు.పోలీసులు--ప్రజల భాగస్వామ్యం ద్వారా సమాజంలో శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని, ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలోవీణా, వీణా, శ్రీమతి సుజాత ఎస్ఐ, జయారాణిఇవాఖ×, జ్యోతి ఎజ, గ్రామ సర్పంచ్ మహేశ్వరి ఉపసర్పంచ్ రాజునాయక్ కోయిల్‌కొండ పోలీస్ సిబ్బంది, సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి. రాములు, బి. జగదీష్, బాల్‌రాజ్, శేఖర్ నాయక్, గ్రామ ప్రజలు, యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# మండలం యూనిట్ గా యూరియా బుకింగ్

**- రంగారెడ్డి జిల్లా లో ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా యూరియా అమ్మకాలు.**

**- 1 ఫిబ్రవరి 2026 నుండి అమలు అవుతున్నది**



**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 14**: ఇకపై మండలం యూనిట్ గా యూరియా బుకింగ్ అవుతుంది అని రంగారెడ్డి జిల్లా లో ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా యూరియా అమ్మకాలు జరుగుతాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. ఐతే జిల్లా ప్రాతిపదిక గా మ్యాప్ చేయడం తో జిల్లా లోని ఇతర మండలాల రైతులు యూరియాను జిల్లా లో అందుబాటు లో ఉన్న ఏ డీలర్ వద్ద అయినా బుకింగ్ చేసుకునేవారు. దాని వలన మండలం లో యూరియా అందుబాటు లో ఉన్న, వేరే మండలాల రైతులు బుక్ చేసుకున్నందున వారికి నిరాకరించే పరిస్థితి లేదు. ఇతర మండల రైతులకు యూరియా అమ్మొనియము, మా యూరియా మాకె కావాలి అంటూ రైతులు, సొసైటీలు సైతం విజ్ఞప్తి చెసారు. యూరియా కి ఎలాంటి కొరత లేనందున, ఇండెంట్ పెట్టిన వెంబడే యూరియా కేటాయింపులు జరుగుతున్నందున, తేదీ 12.03.2026 నుండి మండలం యూనిట్ గా మ్యాప్ చేసినారు. రంగారెడ్డి జిల్లా లో 50,552 మంది రైతులు రెండు లక్షల తొమ్మిది వేల యూరియా బస్తాలు బుక్ చేసుకోగా, ఇబ్రహీంపట్నం లో సైతం ఈ 40 రోజులలో 2874 మంది రైతులు 9123 బస్తాలు అప్ ద్వారా కొనుగోలు చేశారు. తేది 12.03.2026 నాడు పిఎసిఎస్ ఉప్పరిగూడ కు వచ్చిన 450 బస్తాలు యూరియా, కొనుగోలు చేసిన రైతుల వివరాలు తనిఖీ చేయగా, సొసైటీ కి సంబంధించిన రైతులు 95%, ఇబ్రాహీంపట్నం మండలం లో ఇతర గ్రామాలకు చెందిన రైతులు 5% బుక్ చేసుకున్నట్లు తేలింది. మరో మూడు రోజులలో 40 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ ద్వారా అందుబాటులోకి రానుంది కావున రైతులు ఎవరు ఆందోళన చెంద వద్దు అని అధికారులు అన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తున్నట్లు తెలిసిన, పంటసాగు చేయని వారు భూమి ఉన్న రైతుల పేరిట బుక్ చేసుకొని నిల్వ చేసి నట్లు గుర్తించినా ఎస్ఎన్టిఎల్ కమ్మొడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన శిక్ష కు అర్హులవుతారు. కావున రైతులు కూడా వారి ఫోన్ నంబర్ కు యూరియా బుకింగ్ కై వచ్చె ఓటిపి వివరాలను ఇతరులకు షేర్ చేయరాదని, డీలర్ వద్ద ఉన్న వాలంటీర్ల సహాయం తో లేదా తెలిసిన వారి సహాయం తో ఇంటి వద్ద నుండే యూరియా బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు.

# '99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో నిర్లక్ష్యం బట్టబయలు

**- సోమారం ట్రైబల్ స్కూల్‌పై కలెక్టర్ సత్య శారద ఆకస్మిక దాడి**

**- ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్ సస్పెండ్‌కు ఆదేశాలు , నర్సింగ్ సిబ్బందికి షోకాజ్**



**పర్వతగిరి, ప్రజాదర్బార్,మార్చి14**: మండలంలోని సోమారం గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరుపై కఠినంగా స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న '99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీలో పాఠశాలలో ఉన్న లోపాలు బట్టబయలయ్యాయి.తనిఖీ సందర్భంగా తరగతి గదులు, రికార్డు గది, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు మరియు పాఠశాల పరిసరాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదులు, వంటగది అపరిశుభ్రంగా ఉండడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం అస్సలు సహించబోమని హెచ్చరించారు.విద్యార్థుల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని స్పష్టం చేసిన కలెక్టర్, ఆహార పదార్థాల నిల్వ మరియు వంటగది పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శారదలను సస్పెండ్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత డీసీఓకు సూచించారు.అలాగే 99 రోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల విద్యా కార్యకలాపాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం పట్ల పీఓ అపర్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేవతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఔషధాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న బీజీఎన్ఎం (నర్సింగ్ సిబ్బంది) విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు వారికి కూడా షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలతతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 28న జాతీయ లోక్ అదాలత్

**-అధిక కేసుల పరిష్కారానికి పోలీసుల సహకారం అవసరం - జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి వి. మాధవి లత**



**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 14**:మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు పోలీసు అధికారులు పూర్తి సహకారం అందించాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి వి.మాధవి లత సూచించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు ఆమె శనివారం చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ కోర్టు హాలులో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చౌటుప్పల్ కోర్టు పరిధిలో అధిక సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నందున రాజీ పడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజీకి అనుకూలమైన కేసుల్లో లోక్ అదాలత్ నోటీసులు అందజేయాలని తెలిపారు.ప్రి–సిట్టింగ్స్ ద్వారా కేసుల్లోని ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరేలా ప్రయత్నాలు చేయాలని,ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.లోక్ అదాలత్ నిర్వహణపై కోర్టు పరిధిలోని గ్రామాల వరకు ప్రజలకు అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు పర్యవేక్షణలో లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ లోక్ అదాలత్ ద్వారా కేసుల పెండింగ్ తగ్గడమే కాకుండా సమాజంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు.మార్చి 28 వరకు ప్రతిరోజూ కక్షిదారులు తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ మధుసూధన్,సీఐ మన్మధ్ కుమార్,నారాయణపూర్ సీఐ రాములు,ఎక్సైజ్ సీఐ బాలోజీ నాయక్, ఎస్ఐలు,ట్రాఫిక్,పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**- విద్యార్థులను ముమ్మరంగా తనిఖీ చేసిన ఇన్విజిలేటర్లు**

**- పరీక్షా కేంద్రాలను సందర్శించిన మండల అధికారులు**



**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి14:** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరికైనా ఇబ్బందులు తలెత్తుతే పరీక్షా కేంద్రాల వద్ద అధికారుల ఫోన్ నంబర్లు ఉంచారు. ఏదైనా సమస్య వస్తే వారి దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఎగ్జామ్ ప్రారంభమైన 5 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఇబ్రహీంపట్నం మండలంలో 2365 మంది విద్యార్థులు, యాచారం మండల పరిధిలో 823 మంది విద్యార్థులు, మంచాల మండలంలో 514 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం మొత్తం 3702 మంది విద్యార్థులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3 మండలాల్లో పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులను తనిఖీలు చేసి పరీక్ష కేంద్రాల్లోకి ఇన్విజిలేటర్లు అనుమతించారు. గత ఏడాది నుండి 24 పేజీల బుక్‌లెట్ విధానం అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 తో ఎగ్జామ్స్ ముగుస్తాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పరీక్షా కేంద్రాన్ని తహసిల్దార్ లు, ఎంపీడీవో లు సందర్శించారు. తొలిరోజు ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల పరీక్షా కేంద్రాలను సీఐలు సందర్శించారు. విద్యార్థులంతా చాలా ప్రశాంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాస్తున్నారని, పరీక్షా కేంద్రాల వద్ద ఎవరు కూడా విద్యార్థులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వారు తెలిపారు

# సొంత నిధులతో గుంతలు పూడ్చిన సర్పంచ్

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 14(ప్రజాదర్బార్)**భువనగిరి నుంచి గజ్వేల్, సిద్దిపేట వెళ్లే జాతీయ రహదారి ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. గత కొంతకాలంగా ఈ రహదారి అస్తవ్యస్తంగా మారి, గుంతలు పడటంతో అనేకమంది వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. శనివారం తుర్కపల్లి మండల పరిధిలోని జేతురం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ వినూత్నంగా స్పందించారు.? తన సొంత నిధులతో జేసీబీ, ట్రాక్టర్లను ఏర్పాటు చేసి రహదారిపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎంతోమంది అమాయకులు యాక్సిడెంట్ల వల్ల ప్రాణాలు కోల్పోయారని



?"ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి, మరో ప్రాణం పోకముందే ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, తండా వాసులు పెద్ద ఎత్తున పాల్గొని సర్పంచ్ చొరవను అభినందించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

**శామీర్ పెట,మార్చి14(ప్రజాదర్బార్):**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫా కిట్లను ముస్లిం సోదరులకు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ గులాం ఇక్రిద్, మున్సిపల్ చైర్మన్ జాము రవి, కౌన్సిలర్ నీరజ్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసం ఉపవాసం, ఆధ్యాత్మికత మరియు సేవా భావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రంజాన్ తోఫా కిట్లను అందించడం సంతోషకరమని అన్నారు. ఈ కిట్లు పేద మరియు అవసరమైన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.




# వేసవిలో నర్సరీ మొక్కలను జాగ్రత్తగా పెంచాలి జెడ్పి సీఈవో చందర్ నాయక్

**- గృహప్రవేశంలో పాల్గొన్న అధికారులు**




బాన్సువాడ : నసురుల్లాబాద్, మార్చి 14 ప్రజాదర్బార్.నర్సరీలలో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని, వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలని కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సీఈఓ చందర్ నాయక్ శనివారం నసురుల్లాబాద్ మండలంలోని నసురుల్లాబాద్, లింగంపల్లి తాండ గ్రామపంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. నర్సరీలలో ఉన్న మొక్కలు ఎండిపోకుండా సురక్షితంగా సంరక్షించాలని కార్యదర్శి సూచించారు. ఎండాకాలం దృష్ట్యా మొక్కలకు సమయానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం లింగంపల్లి తాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థులకు సక్రమంగా చేరేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ సర్పంచ్ డి లక్ష్మి శంకర్ నాయక్, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, ఎంపీఓ సూర్యకాంత్, ఏపీవో సౌజన్య, గ్రామ సెక్రటరీ రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కల్లూరి సాయిలు, లింగంపల్లి తండా సెక్రటరీ శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.




మరణం ప్రకృతి - స్మరణం మధురం

పూజ్యనీయులు మా నాన్న
కీ.శే. శ్రీ కుర్ర నర్సింహా గారు (చిన్న పెంటయ్య)
(15-05-1947 - 07-03-2026)
స్వర్గస్తులైన సందర్భంగా, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, శాస్త్రోక్తంగా దశదిన కర్మ మరియు శ్రద్ధాంజలి కార్యక్రమము నిర్వహించడము జరుగును.

కార్యక్రమ వివరాలు

తేదీ: 15-03-2026

వేదిక: మా స్వగృహము నందు, 16-81, న్యూ మిర్జాలగూడ, మల్కాజ్గిరి.

భోజన సమయం: మధ్యాహ్నం 1:00 గంటల నుండి

"నాన్న నీవు మా నుండి భౌతికంగా దూరం అయినా, నీ మధుర జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా హృదయాల్లో పదిలంగా నిలిచి ఉంటాయి. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రదిస్తున్నాము"

శోకతప్త హృదయాలతో: రేణు కుమార్, నీలవేణి, హరిశంకర్, వేణు గోపాల్ (గోపి), విజయ్ కుమార్, చిరంజీవి, గీత, కోడల్లు, అల్లుడు, మనవల్లు, మనవరాల్లు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com